**విలేకరులు కావలెను**

**తొలివెలుగు** జాతీయపత్రికలో పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతుంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9491134365



TGTEL/26/A6221

# తొలివెలుగు

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం.. జాతీయపత్రిక

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 01 | సంచిక : 88 | సోమవారం | 26-10-2026 | ఎడిటర్: యంజాల ప్రవీణ్ | పేజీలు: 08 | వెల: రూ.2/- |
|---|---|---|---|---|---|---|---|
| Yadadri Bhuvanagiri | Volume:01 | Issue:88 | Monday | 26-10-2026 | Editor:Yamjala praveen | Pages:08 | Cost:2/- |


## ఈఎస్ఐ అక్రమాలపై విచారణ జరిపించాలి

రాష్ట్రంలోని నాలుగు ప్రధాన ఈఎస్ఐ దవాఖానల్లో క్లీనింగ్ కాంట్రాక్టుల పేరుతో జరిగిన అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం విజిలెన్స్ విచారణతో సరిపెట్టకుండా, ఈ కుంభకోణంపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కల్పనా కమిటీ నివేదికను, అధికారుల సిఫార్సులను సైతం తుంగలో తొక్కి, క్లీనింగ్ చార్జీలను చదరపు అడుగుకు రూ.10 నుంచి రూ.49.50 పెంచారని తెలిపారు.



## "మన్ కీ బాత్"కి 12 ఏళ్లు..

### ప్రధాని మోడీ భావోద్వేగ వ్యాఖ్యలు

- ప్రధాని మోదీ నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌కు 12 ఏళ్లు
- 2014 అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా తొలి ఎపిసోడ్ ప్రసారం
- మన్ కీ బాత్‌ను స్ఫూర్తిదాయకమైన యాత్రగా అభివర్ణించిన ప్రధాని

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీ నెల నిర్వహించే రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" 12 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణం స్ఫూర్తిదాయకం మోడీ అభివర్ణించారు. దేశంలోని సామాన్య ప్రజలు చేస్తున్న అసాధారణ సేవలను గుర్తించి, వారి కృషిని దేశ ప్రజలకు పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశంగా నిలిచిందని అన్నారు.

- మిగతా 2వ పేజీలో

# ఏపీకి అర్ణబ్ తుపాను ముప్పు

### అర్నబ్ తుఫాను ప్రభావంపై సీఎం చంద్రబాబు సమీక్ష

- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- గంటకు 140 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం
- భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
- తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
- గర్భిణులను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని ఆదేశం
- ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచన



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు

- మిగతా 2వ పేజీలో



## ఐటీ ఉద్యోగాలు తెలుగు, తమిళులకే..

- కన్నడ వారికి భాషా ఆధారంగా వివక్ష..
- కర్ణాటక యువతి సంచలన ఆరోపణలు..
- చర్యలు తీసుకుంటామని సీఎం డీకే వార్నింగ్..

2లో



2లో

## అట్టుడుకుతున్న యూరప్..

యూరప్ వ్యాప్తంగా సామాన్యుల ఆగ్రహ జ్వాలలు మిన్నంటుతున్నాయి. పెరిగిన జీవన వ్యయం, అందుబాటులో లేని నివాస గృహాలు, చాలీచాలని వేతనాలు, క్షీణిస్తున్న ప్రభుత్వ సేవలు, ప్రభుత్వాల విధానాలపై ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తి వరుసగా రెండో వారాంతంలో కూడా అనేక దేశాలను కంపింపజేసింది. ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ఆల్బేనియా, బెల్జియం వంటి దేశాల్లో లక్షలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు.

# గోదావరిలో నీళ్లు ఖతం..

### గోదావరిలో 3 టీఎంసీల నీటి నిల్వకు ప్రయత్నం

### ఎల్ నినోతో వర్షాభావ పరిస్థితులు పెరిగే అవకాశం

### పలు జిల్లాలకు తాగునీటి సరఫరాపై ముందస్తు చర్యలు

### రైతులు తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశం ఉందని, గోదావరి నీటి లభ్యత తగ్గకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. గోదావరిలో నీరు అంచనాలకు మించి వేగంగా తగ్గుతోందని, అందుబాటులో ఉన్న నీటిని సాధ్యమైనంత ఎక్కువగా నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు తెలిపారు. రైతులు కూడా నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గోదావరిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు 3 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవాలని మంత్రి అధికారులకు

- మిగతా 2వ పేజీలో





## ఏపీకి అతి తీవ్ర తుపాను ముప్పు..

# 8 జిల్లాల్లో హై అలర్ట్

- ఆంధ్రప్రదేశ్‌పైకి దూసుకొస్తున్న అతి తీవ్ర తుపాను
- అక్టోబర్ 28న విశాఖ-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం
- బాపట్ల నుంచి విజయనగరం వరకు 8 జిల్లాలపై తీవ్ర ప్రభావం
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే సూచన
- ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపునకు ప్రభుత్వ ఏర్పాట్లు

ఆంధ్రప్రదేశ్‌కు తుపాను గండం పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి, అతి తీవ్ర తుపానుగా మారి రాష్ట్రంపై పంజా విసరనుందని వాతావరణ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ఈ తుపానుకు 'అర్ణబ్' (సముద్రం) అని నామకరణం చేశారు. ప్రభావం ముఖ్యంగా బాపట్ల నుంచి విజయనగరం వరకు ఉన్న 8 తీరప్రాంత జిల్లాలపై అధికంగా ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (APSDMA) హెచ్చరించింది.

- మిగతా 2వ పేజీలో



## చర్చిలో లైంగిక వేధింపులు

- బాధితులకు రూ.7 వేల కోట్ల పరిహారం
- లైంగిక వేధింపుల ఆరోపణలపై భారీ ఒప్పందం
- ఏళ్ల తరబడి సాగిన బాధితుల న్యాయపోరాటం
- ఆరోపణలు రుజువైన వారి పేర్లు బహిర్గతం చేయాలని నిర్ణయం
- బీమా సంస్థల నుంచి అదనపు పరిహారానికి అవకాశం

2లో



## రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా మారారు

- రాహుల్ గాంధీకి తెలంగాణ ఒక ఏటీఎంగా మారిందన్న కేటీఆర్
- హామీలు గాలికొదిలి కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని విమర్శ
- సీఎం రేవంత్ పాలనలో స్కామ్‌లు, అవినీతి పెరిగిపోయిందని ఆరోపణ
- 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేసిన కేటీఆర్

2లో

## స్థానిక ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమేఁ

- రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాయన్న విజయసాయి
- అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు నామినేషన్లు చించేస్తున్నారని ఆరోపణ
- 2021 నాటి వైసీపీ అరాచకం కంటే పదింతల అరాచకం ఇప్పుడుందని విమర్శలు
- రాష్ట్ర అభివృద్ధికి మూడో రాజకీయ ప్రత్యామ్నాయమే పరిష్కారమని పునరుద్ఘాటన



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో జరుగుతున్నది ఎన్నికలు కాదని, కేవలం గ్యాంగ్ వార్ మాత్రమేనని ఆయన ధ్వజమెత్తారు. రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నాయని ఆరోపించారు.

- మిగతా 2వ పేజీలో



## "మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే"..

- ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
- మోదీ అధికారంలోంచి దిగరంటూ పాట్నా సభలో ఓ వ్యక్తి నినాదం
- నినాదం చేసిన వ్యక్తిపై ఖర్గే ఆగ్రహం
- ఖర్గే తీరుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం
- కాంగ్రెస్ నిరాశ, నిస్పృహల్లో ఉందని బీజేపీ నేతల విమర్శలు

2లో

## "మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే"..

ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి. బీహార్ రాజధాని పాట్నాలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు ఖర్గే తీరును తీవ్రంగా ఖండించారు. బీహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సింగ్ 139వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సభలో ఖర్గే ప్రసంగిస్తుండగా, ప్రేక్షకుల మధ్యలో ఉన్న సంతోష్ సింగ్ అనే వ్యక్తి "మోదీ నహీ జాయేగా" (మోదీ అధికారంలోంచి దిగరు) అని గట్టిగా అరిచాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఖర్గే, "మోదీ కా బాప్ భీ జాయేగా" (మోదీ ఏంటి.. మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ మూడుసార్లు వ్యాఖ్యానించారు. ఆ వెంటనే కాంగ్రెస్ కార్యకర్తలు సంతోష్ సింగ్‌ను చుట్టుముట్టి, చితకబాది సభా ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం ముదిరింది. ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. "ప్రధాని మోదీపై, ఆయన తండ్రిపై దూషణలకు దిగుతూ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు హుందాతనాన్ని కోల్పోతోంది. వరుస ఓటములతో నిరాశ, నిస్పృహల్లో ఉన్న కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతోంది" అని విమర్శించారు. గతంలో మోదీ తల్లిని, ఆయన పేదరికాన్ని అవమానించారని గుర్తుచేశారు. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా కూడా ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "ప్రధాని మోదీకి దేశవిదేశాల్లో పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు ద్వేషపూరిత రాజకీయాలు చేస్తున్నారు. 140 కోట్ల మంది ప్రజలు ఎన్నుకున్న ప్రధానిని, ఆయన కుటుంబాన్ని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే" అని అన్నారు. బీజేపీ నేతలు తుహిన్ సిన్హా, గిరిరాజ్ సింగ్, నితిన్ నబిన్ తదితరులు కూడా ఖర్గే వ్యాఖ్యలను తప్పుబట్టారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై చర్చించే అంశాలు లేనప్పుడే ప్రతిపక్షాలు ఇలా వ్యక్తిగత దాడులకు దిగుతాయని, ప్రజలు దీనిని గమనిస్తున్నారని, తగిన సమయంలో సమాధానం చెబుతారని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా మారారు

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఒక ఏటీఎంగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వరుస కుంభకోణాలు, అవినీతి జరుగుతున్నా రాహుల్ గాంధీ మౌనంగా ఉండటానికి కారణం.. ఇక్కడి నుంచి ఆయనకు ముడుపులు అందుతుండటమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు జిబ్రాన్ షరీఫ్, తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. దేశమంతా తిరుగుతూ 'ఛాత్రోంకీ గూంజ్' అంటూ ఉపన్యాసాలిచ్చే రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే ధైర్యం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు 420 హామీలిచ్చి, వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. "రాహుల్ గాంధీ అడ్రస్ లేకుండా పోయారు. తెలంగాణలో ఏం జరుగుతుందో ఆయనకు పట్టడం లేదు. ఎందుకంటే ఆయనకు అందాల్సినవి అందుతున్నాయి. అందుకే ఇక్కడి స్కామ్‌లపై, ప్రభుత్వ వైఫల్యాలపై నోరు మెదపడం లేదు" అని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల గురించి భరోసా ఇచ్చిన రాహుల్ గాంధీ, ఇప్పుడు వారిని పూర్తిగా విస్మరించారని అన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించి, సంక్షేమానికి రూ.4,000 కోట్లు కేటాయిస్తామన్న హామీని గాలికొదిలేశారని విమర్శించారు. ఆసరా పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని, రైతులకు ఎకరానికి రూ.15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు.

## అట్టుడుకుతున్న యూరప్..

యూరప్ వ్యాప్తంగా సామాన్యుల ఆగ్రహ జ్వాలలు మిన్నంటుతున్నాయి. పెరిగిన జీవన వ్యయం, అందుబాటులో లేని నివాస గృహాలు, చాలీచాలని వేతనాలు, క్షీణిస్తున్న ప్రభుత్వ సేవలు, ప్రభుత్వాల విధానాలపై ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తి వరుసగా రెండో వారాంతంలో కూడా అనేక దేశాలను కంపింపజేసింది. ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ఆల్బేనియా, బెల్జియం వంటి దేశాల్లో లక్షలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఈ ఆందోళనలు శాంతియుతంగా ప్రారంభమైనప్పటికీ, క్రమంగా పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు, దాడులు, లూటీలు, వీధి పోరాటాలుగా మారడంతో యూరప్ దేశాలు తీవ్ర భద్రతా దళాల దిగ్బంధంలోకి వెళ్ళవలసి వచ్చింది. ఫ్రాన్స్‌లో ఈ అసంతృప్తి అత్యంత తీవ్ర రూపం దాల్చింది. దేశవ్యాప్తంగా సుమారు 4.1 లక్షల నుంచి 8 లక్షల మంది వరకు నిరసనల్లో పాల్గొన్నట్లు అంచనా. ఫ్రెంచ్ రాజధాని ప్యారిస్‌లో వేలాది మంది కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరిన క్రమంలో, ఆందోళనకారులు తాత్కాలిక బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసులపైకి రాళ్ళు, ఇతర వస్తువులను విసిరారు. ముసుగులు ధరించిన కొందరు యువకులు కార్ల షోరూమ్‌ల అద్దాలను ధ్వంసం చేయడంతో పోలీసులు లాఠీఛార్జ్, టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లను ఉపయోగించవలసి వచ్చింది. మార్సెయిల్, బోర్డో, లియాన్ వంటి నగరాల్లో చెత్తకుండీలకు నిప్పుపెట్టి రాకపోకలను స్తంభింపజేశారు. పరిస్థితి చేయిదాటకుండా 70,000 మంది పోలీసులను మోహరించిన ఫ్రెంచ్ ప్రభుత్వం, దాదాపు 1,000 మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకుంది.

## ఐటీ ఉద్యోగాలు తెలుగు, తమిళులకే..

కర్ణాటకలో స్థానిక కన్నడిగులను ఉద్దేశపూర్వకంగా ఉద్యోగాలకు దూరంగా ఉంచినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం డీకే శివకుమార్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూర్ ఐటీ కంపెనీలు కన్నడ మాతృభాషగా ఉన్న వ్యక్తులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఓ యువతి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో సీఎం స్పందించారు. ఎక్స్‌లో స్పందించిన సీఎం.. "ఏదైనా ప్రైవేట్ సంస్థ ఉద్దేశపూర్వకంగా కన్నడిగులను పక్కనపెట్టినట్లు తేలితే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది" అని అన్నారు. కర్ణాటకలో కన్నడిగులు హక్కులు, గౌరవం, ఉద్యోగావకాశాలు ఏ కారణంతో నిర్లక్ష్యం చేయడాన్ని ప్రభుత్వం అనుమతించదని అన్నారు. బెంగళూరు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన భారత సాంకేతిక రాజధాని అని డీకే శివకుమార్ పేర్కొన్నారు. కన్నడిగుల నైపుణ్యాలు, ప్రతిభపై తమకు గర్వం ఉందని, వారి ప్రయోజనాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# ఏపీకి అర్ణబ్ తుపాను ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమ--యానాం--కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

### భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

తుఫాను ప్రభావంతో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలపై గాలులు, వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా సగటున 292.55 మి.మీ., అల్లూరి సీతారామరాజు జిల్లాలో 281.17 మి.మీ., విశాఖపట్నంలో 253.87 మి.మీ., శ్రీకాకుళంలో 249.18 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల సగటు వర్షపాతం 95 మి.మీ.గా ఉంటుందని అంచనా వేశారు.

### గర్భిణీలను ముందే ఆసుపత్రులకు తరలించాలి

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ...'తుఫాను వల్ల గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది..... విద్యుత్ శాఖ పూర్తి సన్నద్ధతతో ఉండి విద్యుత్ పునరుద్దరణ వేగంగా జరిగేలా చూడాలి. సముద్రంపై వేటకు వెళ్లిన అన్ని బోట్లు తీరానికి వచ్చేలా చూడాలి. భారీ వర్షాలతో వచ్చే వరదతో నీటి వనరులను నింపేందుకు అవసరమైన అన్ని చర్యలు ఇరిగేషన్ శాఖ తీసుకోవాలి. జీరో ఇన్సిడెంట్స్ లక్ష్యంగా అన్ని స్థాయిలో ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాలి. ఒక సారి తుఫాను ప్రభావం మొదలై రాకపోకలకు ఆటకం కలిగితే గర్భిణీలు ఇబ్బందులు పడతారు. ఈ వారంలో కాన్పులు అయ్యే గర్భిణీలను ముందుగానే ఆసుపత్రికి తరలించాలి. తాగునీరు, ఆహారం పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలి. వీటికి నిధుల కొరత లేకుండా కలెక్టర్లు చూసుకోవాలి. పునరావాస కేంద్రాల్లో వసతులు, సౌకర్యాలు ఉండాలి. తుఫాను ప్రభావిత ప్రాంతం ప్రజల నుంచి చిన్న ఫిర్యాదు కూడా రాకూడదు. సెల్ ఫోన్ నెట్వర్క్ దెబ్బతింటే వెంటనే పునరుద్దరించేలా ఏజెన్సీలను సిద్దం చేయాలి. ఈ విషయంలో జాప్యాన్ని సహించవద్దు' అని ఆదేశించారు. సివిల్ సప్లై, మునిసిపల్, పంచయతీ రాజ్, విద్యుత్, హోం, ఫైర్, వ్యవసాయ శాఖ అధికారులు తుఫాను సన్నద్దత చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు.

### చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లన్నీ వెంటనే తీరానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 10 ఎన్‌డీఆర్ఎఫ్, 11 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని రిజర్వాయర్లలోకి మళ్లించి, నీటిని నిల్వ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుపాను తీవ్రత దృష్ట్యా ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటున్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## "మన్ కీ బాత్"కి 12 ఏళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఇన్నేళ్లుగా తనకు ఆప్యాయత, ఆదరణ చూపిన శ్రోతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 25న మన్ కీ బాత్ 139 వ ఎపిసోడ్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం 2014, అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా ప్రారంభమైంది. ఆకాశవాణి, దూరదర్శన్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు చేరువైంది. తాజా మన్ కీబాత్ ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ ప్రజల కృషిని దగ్గరగా తెలుసుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. తనకు మన్ కీ బాత్ అనేది ప్రజలకు సేవ చేసుకునే తీర్థయాత్రతో సమానమని వివరించారు. సమాజం, దేశం కోసం నిస్వార్థంగా పనిచేసే వ్యక్తులే నిజమైన తీర్థక్షేత్రాల వంటి వారని వ్యాఖ్యానించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎంతోమంది అసాధారణమైన పనులు చేస్తున్నప్పటికీ, వారి సేవలు తరచుగా సమాజం దృష్టికి రావడం లేదని అన్నారు. అలాంటి వ్యక్తుల స్ఫూర్తిదాయక కథనాలను మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజల ముందుకు తీసుకురాగలుగుతున్నామని అన్నారు. .

## చర్చిలో లైంగిక వేధింపులు..

అమెరికాలో కాథలిక్ చర్చి చరిత్రలోనే అత్యంత భారీ సెటిల్మెంట్‌లలో ఒకటి వెలుగు చూసింది. మతాధికారులు, సిబ్బంది చేతిలో లైంగిక వేధింపులకు గురైనట్లు ఆరోపించిన సుమారు 1,300 మంది బాధితులతో న్యూయార్క్ కాథలిక్ ఆర్చ్‌డయాసిస్ 80 కోట్ల డాలర్ల (దాదాపు 800 మిలియన్ డాలర్లు) భారీ ఒప్పందానికి అంగీకరించింది. శనివారం (అక్టోబర్ 24) బాధితుల తరఫు న్యాయవాదులు ఈ చారిత్రక ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు. మతాధికారులకు పంపిన ఈ-మెయిల్‌లో ఆర్చ్‌డయాసిస్ ఆర్చ్‌బిషప్ రోనాల్డ్ హిక్స్ సైతం ఈ పరిణామాన్ని ధృవీకరించారు. ఒప్పందం కుదిరిందని, త్వరలోనే లాంఛనంగా సంతకాలు పూర్తికానున్నాయని తెలిపారు. నవంబర్ 6వ తేదీతో మొదలయ్యే వారంలో తుది పత్రాలపై సంతకాలు జరిగే అవకాశం ఉంది. లైంగిక వేధింపుల ఆరోపణలపై గత ఏడేళ్లకు పైగా కొనసాగుతున్న న్యాయపోరాటానికి ఈ ఒప్పందంతో తెరపడింది. దశాబ్దాలుగా న్యాయం కోసం పోరాడుతున్న బాధితులు, వారి తరఫు న్యాయవాదులు ఈ ఒప్పందాన్ని బాధ్యతాయుతమైన, చారిత్రక విజయంగా అభివర్ణించారు. బాధితుల తరఫు వాదిస్తున్న ప్రముఖ న్యాయవాది జెఫ్ ఆండర్సన్ మాట్లాడుతూ.. న్యాయం కోసం సాగిన ఈ ప్రయాణంలో బాధితులు ప్రదర్శించిన ధైర్యం, పట్టుదల అసాధారణమని కొనియాడారు. ఈ ఒప్పందం ద్వారా చర్చిలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం వస్తాయని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఒప్పందం బాధితులు మానసిక క్షోభ నుంచి కోలుకుని, స్వస్థత దిశగా అడుగులు వేయడానికి దోహదపడుతుందని ఆర్చ్‌బిషప్ హిక్స్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీకి అతి తీవ్ర తుపాను ముప్పు.. 8 జిల్లాల్లో హై అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్ 28న మధ్యాహ్నం సమయంలో విశాఖపట్నం-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలకు సిద్ధమైంది. ఈ తుపాను గత ఏడాది వచ్చిన 'మొంథా' తుపాను కంటే తీవ్రంగా ఉండొచ్చని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఫోన్‌లో 'ది హిందూ'తో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 12 రాష్ట్ర విపత్తుల స్పందన దళం (ాణ=ఖీ), 7 జాతీయ విపత్తుల స్పందన దళం (చీణ=ఖీ) బృందాలు ఉన్నాయని, ముందుజాగ్రత్త చర్యగా మరో మూడు చీణ=ఖీ బెటాలియన్లను కేంద్రం నుంచి అభ్యర్థించినట్లు వివరించారు. తుపాను తీవ్రతకు పాత కచ్చా ఇళ్లు, చెట్లు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, పక్కా ఇళ్లకు కూడా స్వల్ప నష్టం వాటిల్లవచ్చని ఆయన అంచనా వేశారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అక్టోబర్ 27వ తేదీలోగా సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ పునరావాస కేంద్రాలలో పారిశుద్ధ్యం, నిత్యావసర సరుకుల నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలపై తుపాను ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం మధ్యాహ్నానికే తూర్పు మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది సోమవారం తెల్లవారుజామున తుపానుగా, మంగళవారానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (×వీఱ) తెలిపింది. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురవొచ్చని, మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్ష తీవ్రత పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 40 మిల్లీమీటర్ల లోపు మోస్తరు వర్షపాతం నమోదైంది. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం, 1971 నుంచి 2026 మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని 61 తుపానులు తాకగా, వాటిలో హుద్‌హుద్‌తో సహా 10 తుపానులను 'అతి తీవ్ర తుపానులు'గా వర్గీకరించారు. ఈ కేటగిరీలో చివరిసారిగా 2018లో 'తిత్లీ' తుపాను పలాస సమీపంలో తీరం దాటింది. ఇప్పటికే విశాఖ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంది. ప్రజలకు సహాయం కోసం 112, 1070, 1800 425 0101 టోల్ ఫ్రీ నంబర్లను ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

# గోదావరిలో నీళ్లు ఖితం..

(మొదటి పేజీ తరువాయి)



సూచించారు. అవసరమైతే మరో అర మీటరు మేర నీటి నిల్వ స్థాయిని పెంచి, గోదావరిలోనే నీటిని భద్రపరిచే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు సూర్యాపేట, వరంగల్ జిల్లాలకు కూడా మిషన్ భగీరథ ద్వారా గోదావరి నీటిని అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తుమ్మల వెల్లడించారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### ఎల్ నినోతో వాతావరణ మార్పుల ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, దీని కారణంగా వేడిగాలులు, వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంపైనా ఈ ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. వాతావరణంలో అసమతుల్యత వ్యవసాయ రంగంతో పాటు ప్రజల ఆరోగ్యం, పశుపక్ష్యాదులపై కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చన్నారు. భవిష్యత్తులో బస్రా వంటి ప్రాంతాల్లోనూ నీటి లభ్యతకు సంబంధించి తీవ్రమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

### రైతులు పంటల ఎంపికలో జాగ్రత్త

పరిస్థితిని ముందుగానే గుర్తించిన ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారని తుమ్మల తెలిపారు. అత్యవసర అనుమతులు తీసుకుని అవసరమైన పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు. నీటి లభ్యత, నేలలో తేమ, స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి పంటల ఎంపికపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. మొత్తంగా, ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి నిల్వలు, తాగునీటి సరఫరా, సాగునీటి వినియోగంపై ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవడం కీలకమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే

ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే. బీహార్‌ను మించి పోయి, రెండు కుటుంబాలకు చెందిన ఒక హిందూ కుల గ్యాంగ్, మరో మైనారిటీ మతానికి చెందిన గ్యాంగ్‌లు మన రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు కుటుంబ గ్యాంగులకు అధికారం దక్కకుండా చేస్తే తప్ప ఏపీలో ప్రజలకు రక్షణ ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అభివృద్ధి కేవలం మూడవ ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ వలనే సాధ్యమవుతుందని, అదే ఏపీకి శరణ్యమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు.. ఈ ముగ్గురు కలిసి ఒక కూటమిగా ఏర్పడి, స్థానిక ఎన్నికల్లో పోటీపడి నామినేషన్లు చించేస్తున్నారు" అని విమర్శించారు. 2021లో వైసీపీ చేసిన అరాచకం కంటే పదింతలు ఎక్కువ అరాచకం ఈ రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

26-10-2026 rrr_26-10-2026 rrr.qxd 26-10-2026 10:48 Page 1



# గుర్తుతెలియని వ్యక్తి మృతి

- గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతూ మృతి.. కేసు నమోదు చేసిన పోలీసులు
- మృతుడి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి



**తొలివెలుగు, వనస్థలిపురం:** గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 55 నుంచి 60 ఏళ్ల వయస్సు గల వ్యక్తి అక్టోబర్ 17న తెల్లవారుజామున 5.15 గంటల సమయంలో ఆటోనగర్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో కాలినడకన వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం వేగంగా, అజాగ్రత్తగా నడిపి అతడిని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం పోలీసుల సమక్షంలో ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స అనంతరం సంరక్షణ నిమిత్తం అతడిని అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఏలేటి ఆశ్రమానికి తరలించారు. అయితే, గాయాల కారణంగా అక్టోబర్ 21న అతడు మృతి చెందినట్లు ఆశ్రమ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిసినవారు, కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే వనస్థలిపురం పోలీసులకు 8712662300, 8712662637, 8712662277 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# నెరవేరిన రైతు కష్టం.. వారాహి ఆగ్రోకు సత్కారం

- మునిపంపుల ఐకేపీ కేంద్రం స్థలం చదును
- 12 రోజులుగా శ్రమించిన యజమాన్యం
- రైతుల సంక్షేమమే ధ్యేయం: సర్పంచ్ వెంకటేశం



**తొలివెలుగు, రామన్నపేట:** మండలంలోని మునిపంపుల గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం అభివృద్ధికి సహకరించిన 'వారాహి ఆగ్రో ఇండస్ట్రీస్' యాజమాన్యాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం, మార్కెట్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కొనుగోలు కేంద్రం స్థలం అసమానంగా ఉండటంతో రైతులు ధాన్యం విక్రయాల సమయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన యాజమాన్యం, గత 12 రోజులుగా యంత్రాల సహాయంతో స్థలాన్ని చదును చేయించింది. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ.. ఐకేపీ కేంద్రం వద్ద మెరుగైన వసతులు లేక రైతులు పడుతున్న కష్టాలను గుర్తించి ముందుకు వచ్చిన వారాహి ఆగ్రో ఇండస్ట్రీస్‌ను అభినందించారు. గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, మార్కెట్ అభివృద్ధి కమిటీ గౌరవ సభ్యులు మామిడి పద్మారెడ్డి, కట్ట యాదయ్య, తాళ్లపల్లి జితేందర్, వార్డు సభ్యులు, వారాహి ఆగ్రో ప్రతినిధులు నంబూరి కిరణ్, చంద్రన్న, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది భాజపా ప్రభుత్వమే

- జూలూరులో పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్
- కేంద్ర నిధులతోనే సంక్షేమ పథకాల అమలు

**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి :** రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని జూలూరు గ్రామంలో భాజపా మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమై ప్రజలను మోసగించిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల వల్ల రాష్ట్రం అప్పులమయంగా మారిందన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకాలకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే సింహభాగం నిధులు కేటాయిస్తోందని వివరించారు. కేంద్ర నిధులతో పథకాలు అమలు చేస్తూ తమ ఘనతగా డబ్బా కొట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలే చంద్రశేఖర్, నాయకులు మేకల చొక్కారెడ్డి, చిక్క కృష్ణ, పల్లెకాడి బసవయ్య, రంగారెడ్డి, చెరుకు వెంకటేష్, పశులాది రామచందర్‌రావు, కేసారం కృష్ణారెడ్డి, ఉప్పునూతల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



- హయత్‌నగర్‌లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం
- ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



**తొలివెలుగు, హయత్‌నగర్:** అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. హయత్‌నగర్‌లోని మారాం అపార్ట్‌మెంట్స్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉగాది ఎల్లప్ప, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షుడు మర్రి మధుసూదన్, నాయకులు కడారి యాదగిరి, వెంకన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి తీరుపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం



- పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా రాజకీయ డ్రామా అంటూ విమర్శలు
- పల్లివాడ ఘటనను రాజకీయ వివాదంగా మార్చొద్దని హితవు
- చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం డిమాండ్

**తొలివెలుగు, రామన్నపేట :** పల్లివాడ గ్రామంలో దుర్గామాత నిమజ్జనం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనను రాజకీయంగా వాడుకుంటూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించడం సరికాదని సర్పంచ్‌ల ఫోరం నాయకులు విమర్శించారు. ఈ ఘటనపై రాజకీయ ఆరోపణలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సర్పంచ్‌ల ఫోరం నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గామాత నిమజ్జనం రోజున పల్లివాడ గ్రామంలో కొందరు మద్యం మత్తులో మహిళపై బీరు బాటిల్‌తో దాడికి యత్నించారని, వైన్స్ దుకాణం ఎదుట అసభ్య పదజాలంతో దూషిస్తూ భయానక వాతావరణం సృష్టించారని ఆరోపించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు జోక్యం చేసుకుంటే, ఆ ఘటనను రాజకీయ వివాదంగా మార్చడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కందిమల్ల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పండుగ సమయంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉంటే కొందరు మద్యం మత్తులో గొడవలకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలను ఖండించాల్సిన నాయకులు నిందితులకు మద్దతుగా నిలవడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. గంగుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం సరైన విధానం కాదన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలను ఉపేక్షించరాదని పేర్కొన్నారు. సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న ఎస్సై సతీష్‌ను బెదిరించడం, పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం తగదన్నారు. మహిళపై దాడికి సంబంధించిన ఘటనపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండగా, దానిని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని అభిప్రాయపడ్డారు. రామన్నపేటలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని సర్పంచ్‌ల ఫోరం నాయకులు స్పష్టం చేశారు. పల్లివాడ ఘటనకు సంబంధించిన వాస్తవాలను సమగ్రంగా పరిశీలించి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# వైభవంగా 'మర్రి గోల్డ్' కొత్త షోరూమ్ ప్రారంభం

- చైతన్యపురిలో రెండవ శాఖ ఏర్పాటు
- షోరూమ్‌ను ప్రారంభించిన డైరెక్టర్ మధుమతి
- ప్రారంభోత్సవ ఆఫర్‌గా 'జీఎస్టీ' మినహాయింపు





**తొలివెలుగు, దిల్‌సుఖ్‌నగర్ :** ప్రముఖ స్వర్ణాభరణాల సంస్థ 'మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్' తన రెండవ షోరూమ్‌ను చైతన్యపురిలోని ప్రధాన రహదారిపై (ఐసీఐసీఐ బ్యాంక్ సమీపంలో) ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభించింది. ఈ నూతన షోరూమ్‌ను సంస్థ డైరెక్టర్ ఎం. మధుమతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇప్పటికే కూకట్‌పల్లిలో మొదటి షోరూమ్ ద్వారా కస్టమర్ల ఆదరణ పొందిన ఈ సంస్థ, చైతన్యపురిలో రెండో శాఖను అందుబాటులోకి తెచ్చింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకట్ రెడ్డి, డైరెక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ.. నాణ్యత, విభిన్న డిజైన్లతో వినియోగదారులకు మెరుగైన షాపింగ్ అనుభూతిని అందించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అన్ని రకాల బంగారు, వజ్రాభరణాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్‌గా జీఎస్టీ లేకుండా ఆభరణాలను విక్రయిస్తున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా.. బాధితులకు అండగా ఎస్సై ఐలయ్య

- విధి నిర్వహణలో నీతి, నిజాయితీకి ప్రాధాన్యం
- ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహారం
- గ్రామ సర్పంచులు, స్థానిక నాయకులతో సమన్వయం
- పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెంచేలా విధులు



**తొలివెలుగు, ఆత్మకూర్ (ఎస్) :** ప్రజలకు రక్షణ కల్పించడం, బాధితులకు అండగా నిలవడం, చట్టంపై అవగాహన పెంచుతూ శాంతిభద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యతలు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు భయం కాకుండా భరోసా కల్పిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరిధిలో పరిష్కార మార్గాలను అన్వేషించడం ఎంతో కీలకం. ఈ దిశగా ఆత్మకూర్ ఎస్ ఎస్సై ఐలయ్య ప్రజలతో మమేకమవుతూ విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా..**

వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే బాధితుల ఫిర్యాదులను శ్రద్ధగా వినడం, వాస్తవాలను పరిశీలించడం, చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పోలీసు విధుల్లో ముఖ్యమైన అంశాలు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య విభేదాలు, భూ వివాదాలు, ప్రేమ వ్యవహారాలు, గ్రామాల్లో తలెత్తే సమస్యలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు ఇరువర్గాల వాదనలు విని, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. బాధితులు తమ సమస్యలను నిర్భయంగా చెప్పుకునే వాతావరణం కల్పించడం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.

**నాయకులు, సర్పంచులతో సమన్వయం..**

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, పోలీసుల మధ్య సమన్వయం అవసరం. గ్రామాల్లో తలెత్తే వివాదాలు, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారానికి కృషి చేయడంలో పరస్పర సహకారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆత్మకూర్ ఎస్ మండలంలోని స్థానిక నాయకులు, గ్రామ సర్పంచులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ స్థానిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవడం ప్రజా పోలీసింగ్‌కు దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే వ్యక్తిగత పరిచయాలు, హోదాలు, రాజకీయ పలుకుబడులకు అతీతంగా చట్టం ముందు అందరూ సమానులనే సూత్రాన్ని పాటించడం పోలీసుల బాధ్యత. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి, చట్టబద్ధంగా స్పందించినప్పుడే ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుంది.

**హక్కులపై అవగాహన.. చట్టంపై గౌరవం:**

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు చట్టాలను గౌరవించాలని సూచించడం కూడా పోలీసుల బాధ్యతల్లో భాగం. అన్యాయం జరిగినప్పుడు బాధితులు సంబంధిత అధికారులను ఆశ్రయించి, చట్టబద్ధమైన మార్గాల్లో న్యాయం కోరాలని అవగాహన కల్పించాలి. వివాదాల సమయంలో సంయమనం పాటించడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా ఉండటం, ఇతరుల హక్కులను గౌరవించడం ద్వారా సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పవచ్చు.

**ప్రజల విశ్వాసమే కీలకం..**

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించినప్పుడే పోలీస్ స్టేషన్‌పై ఉన్న భయాలు తొలగి, భరోసా పెరుగుతుంది. మహిళలు, వృద్ధులు, పేదలు, బలహీన వర్గాల ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా వెల్లడించే అవకాశం కల్పించడం, ప్రతి ఫిర్యాదును సమాన దృష్టితో పరిశీలించడం అవసరం. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే నిష్పక్షపాతంగా విధులు నిర్వహించడం, బాధితులకు చట్టప్రకారం న్యాయం అందేలా చూడటం పోలీసు వ్యవస్థకు మరింత గౌరవాన్ని తీసుకొస్తాయి. ఆత్మకూర్ ఎస్ మండలంలో ప్రజలతో మమేకమవుతూ, స్థానికులతో సమన్వయం కొనసాగిస్తూ ఎస్సై ఐలయ్య విధులు నిర్వహిస్తున్న తీరుపై పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రజలకు భరోసా కల్పిస్తూ, బాధితులకు అండగా నిలుస్తూ, చట్టాన్ని గౌరవించే సమాజ నిర్మాణానికి పోలీసు వ్యవస్థ కృషి చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## పోచంపల్లి నేతన్నకు 'రెండు కోట్ల' చేయూత

- మంజూరు పత్రాన్ని అందజేసిన వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్
- చేనేత కార్మికులకు చేతినిండా పని: సంఘం అధ్యక్షుడు లవకుమార్

**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి:** చేనేత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భరత లవకుమార్ తెలిపారు. ఆదివారం సూర్యపేట జిల్లా కట్టంగూరులో నిర్వహించిన రైతు సదస్సుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూదాన్‌పోచంపల్లి చేనేత సహకార సంఘానికి ప్రస్తుతం ఉన్న రూ.30 లక్షల క్యాష్ క్రెడిట్ పరిమితిని రూ.2 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన మంజూరు పత్రాన్ని సంఘం అధ్యక్షుడు లవకుమార్, పాలకవర్గ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ.. రూ.30 లక్షల క్యాష్ క్రెడిట్‌ను ఏకంగా రెండు కోట్ల రూపాయలకు పెంచడం అభినందనీయమన్నారు. ఈ రుణ సదుపాయం ద్వారా చేనేత కార్మికులకు నిరంతరం చేతినిండా పని కల్పించడంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. సంఘం అభివృద్ధికి సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు సీతా శ్రీశైలం, కోశాధికారి కోడి బాలరాజు, సంచాలకులు గంజి బసవలింగం, మహేశ్వరం నాగమణి, పాలాది జ్యోతి, మేనేజర్ రుద్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చేయూత

- 50 కిలోల సన్న బియ్యం అందజేత

**తొలివెలుగు, రాజాపేట :** మండల పరిధిలోని బొందుగుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండగా నిలిచింది. గ్రామంలో ఇటీవల మరణించిన కొమ్ము ఎల్లమ్మ కుటుంబానికి ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం 50 కిలోల సన్న బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడంలో బీర్ల ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్ద శ్రీకాంత్, సీనియర్ నాయకులు గోపవాని బాలయ్య, విజయ్ కృష్ణ, ముక్క శ్రీను, కొమ్ము నర్సయ్య, ముక్క శ్రీశైలం, గొల్లూరి రాజనర్సయ్య, కొమ్ము నాగరాజు, కొమ్ము సుగుణమ్మ, కట్ట లక్ష్మి, వార్డు సభ్యులు మర్ల శ్రీను, ముక్క శ్రీధర్, గొల్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామి ఆలయంలో స్వర్ణోత్సవ శోభ

- నవంబరు 1 నుంచి 3 వరకు ఆధ్యాత్మిక ఉత్సవాలు
- భక్తులను ఆకట్టుకోనున్న లక్ష బిల్వార్చన, స్వామివార్ల కల్యాణాలు
- ఉత్సవాల ప్రచార కరపత్రం ఆవిష్కరణ

**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి :** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయం స్వర్ణోత్సవ వేడుకలకు ముస్తాబవుతోంది. నవంబరు 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న మార్కండేయ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ప్రచార కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు. భజన మండలి అధ్యక్షుడు కొంగరి బాల నరసింహ నేతృత్వంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ వివరాలను వెల్లడించారు. నవంబరు 1న ద్వాదశ జ్యోతిర్లింగాల మెట్ల పూజ, భజన కార్యక్రమాలతోపాటు శ్రీశ్రీశ్రీ పరిశుద్ధానందగిరి స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబరు 2న విశేష యజ్ఞంతోపాటు భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నవంబరు 3న మహాయజ్ఞం, ఉమామహేశ్వరుల కల్యాణ మహోత్సవం, సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు. మూడు రోజులపాటు జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో భజన మండలి ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి భాస్కర్ పంతులు, సహాయ కార్యదర్శి గుండు బాల నరసింహ, కోశాధికారి ఈపురి సత్యనారాయణతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.





## నెమిలలో పేద కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ చేయూత

- బాధితులకు 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ
- మృతుల కుటుంబాలకు భరోసా ఇచ్చిన నాయకులు

**తొలివెలుగు, రాజాపేట :** మండల పరిధిలోని నెమిల గ్రామానికి చెందిన ఇద్దరు మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ అండగా నిలిచింది. ఇటీవల గ్రామంలో మృతి చెందిన నీల నర్సమ్మ, ఎల్దండ ఎల్లమ్మల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత సహకారంతో ఆదివారం సహాయం అందించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్ట సిద్ధులు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు, నాయకులు పోచంగాళ్ల సుధాకర్, కొలిపాక మల్లేష్, కొలిపాక యాదగిరి, వేముల మహేష్, జమాల్, పండుగ పేద్దులు, డొంకెన లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా రుద్రాభిషేకం.. ఐదు లక్షల పుష్పాలతో పుష్పార్చన!

పటాన్‌చెరు: పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్ ఫేజ్-2లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం మహా రుద్రాభిషేకం, పుష్పార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మాజీ వార్డు సభ్యుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, శాసనసభ ఉపనేత తన్నీరు హరీశ్ రావు, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు బీరంగూడకు విచ్చేసిన హరీశ్ రావుకు బీరంగూడ కమాన్ వద్ద భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ పూజా కార్యక్రమాల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 130 మంది వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా రుద్రాభిషేకం నిర్వహించగా, ఐదు లక్షల పుష్పాలతో చేపట్టిన పుష్పార్చన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హరీశ్ రావు అమీన్‌పూర్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన విందులో పాల్గొన్నారు.



## పేదరికాన్ని గెలిచి.. డాక్టర్లయ్యారు

- ఎంబీబీఎస్ సాధించిన 'చింతల' అన్నాచెల్లెళ్లు
- హర్షిత్, మనుశ్రీలకు ఘన సత్కారం

**తొలివెలుగు, రాజాపేట :** ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెళ్లు ఎంబీబీఎస్ సీట్లు సాధించి మండల కేంద్రానికి గర్వకారణంగా నిలిచారు. రాజాపేటకు చెందిన గ్రామీణ వైద్యుడు డాక్టర్ చింతల రవి, సుప్రియ దంపతుల కుమారుడు హర్షిత్, కుమార్తె మనుశ్రీ (మధుశ్రీ)లు ఉచిత మెడికల్ సీట్లు సాధించడంతో ఆదివారం సర్పంచ్ కోయ మధు, మండల జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోయ మధు మాట్లాడుతూ.. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన రవి తన పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించడమే కాకుండా, తనలాగే గ్రామీణ పేదలకు సేవలు అందించేలా వైద్యులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. కాగా, కుమారుడు హర్షిత్‌కు నిజామాబాద్ వైద్య కళాశాలలో, కుమార్తె మనుశ్రీకి సంగారెడ్డి మెడికల్ కాలేజీలో సీటు వచ్చినట్లు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐరేని నవీన్ కుమార్, మాజీ వార్డు సభ్యుడు కనకయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్ల నర్సింహులు (గొల్లస్వామి), జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పెంట రమేష్, అధ్యక్షుడు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింహులు, కార్యదర్శి బిర్రు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ చెఫ్ దాము కన్నుమూత.. సీఎం విజయ్ తీవ్ర విచారం

- చెఫ్ దాముగా పేరొందిన ప్రముఖ చెఫ్ కె. దామోదరన్ కన్నుమూత
- ఆయన మృతి పట్ల తమిళనాడు సీఎం విజయ్ స్పందన
- పాకశాస్త్ర ప్రపంచం ఒక దిగ్గజాన్ని కోల్పోయిందని పేర్కొన్న సీఎం
- చెఫ్ దాము అందుకున్న పద్మశ్రీ, గిన్నిస్ రికార్డులను గుర్తు చేసుకున్న విజయ్
- ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి




**తొలివెలుగు, చెన్నై:** ప్రఖ్యాత వంటల నిపుణుడు, టెలివిజన్ ద్వారా కోట్లాది మందికి సుపరిచితులైన కె. దామోదరన్ (72) కన్నుమూశారు. 'చెఫ్ దాము'గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆయన, అక్టోబర్ 25న చెన్నైలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెఫ్ దాము కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ఒక సంతాప సందేశాన్ని విడుదల చేశారు. చెఫ్ దాము మరణంతో పాకశాస్త్ర ప్రపంచం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనదైన ప్రత్యేక శైలితో, టెలివిజన్ కార్యక్రమాల ద్వారా వంటల కళను సామాన్య ప్రజలకు సైతం చేరువ చేసిన ఘనత చెఫ్ దాముకే దక్కుతుందని ఆయన కొనియాడారు. వంటగదికే పరిమితమైన కళను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. చెఫ్ దాము అందుకున్న ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని, ఆయన నెలకొల్పిన గిన్నిస్ వరల్డ్ రికార్డును సీఎం విజయ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు.

26-10-2026 rrr_26-10-2026 rrr.qxd 26-10-2026 10:48 Page 3







# మామ ఇంట్లో చోరీ చేసి 'థార్' కొన్నాడు.. మామను పూజకు పిలిచి బుక్కయ్యాడు!

- మామ ఇంట్లో 150 గ్రాముల బంగారం దొంగిలించిన మేనల్లుడు
- చోరీ సొమ్ముతో మహీంద్రా థార్ ఎస్‌యూవీ కొనుగోలు
- కొత్త కారు పూజకు బాధితుడైన మామనే ముఖ్య అతిథిగా ఆహ్వానం
- అనుమానంతో విచారించగా నేరం అంగీకరించిన యువకుడు
- యువకుడితో పాటు చోరీ సొత్తు కొన్న స్వర్ణకారుడి అరెస్ట్

**తొలివెలుగు, మహారాష్ట్ర :** సొంత మామ ఇంట్లోనే చేతివాటం ప్రదర్శించి, ఆ సొమ్ముతో ఖరీదైన కారు కొని, దాని ప్రారంభోత్సవానికి మళ్లీ ఆ మామనే ఆహ్వానించి అడ్డంగా దొరికిపోయాడో 19 ఏళ్ల యువకుడు. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో జరిగిన ఈ వింత ఘటన అందరినీ విస్మయానికి గురిచేసింది. కొల్హాపూర్‌కు చెందిన సమర్ చవాన్ (19) అనే యువకుడు, తన మామ ఉమేశ్ మారుతి చవాన్ ఇంట్లో నుంచి సుమారు 150 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగిలించాడు. వాటిని ఓ స్వర్ణకారుడికి విక్రయించి, వచ్చిన రూ.10 లక్షలతో తన కలల వాహనమైన మహీంద్రా థార్ ఎస్‌యూవీని కొనుగోలు చేశాడు. అంతటితో ఆగకుండా, కొత్త కారుకు పూజ చేయాలని నిర్ణయించుకుని, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తన మామ ఉమేశ్‌నే ఆహ్వానించాడు. మేనల్లుడు కొత్త కారు కొన్నాడన్న సంతోషంతో పూజకు సిద్ధమవుతున్న ఉమేశ్‌కు ఇంట్లో ఊహించని షాక్ తగిలింది. ఇంట్లో భద్రపరిచిన తన భార్య బంగారు ఆభరణాలు బీరువాలో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇది ఎవరో తెలిసిన వారి పనేనని అనుమానించిన వారు, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో, నిరుద్యోగి అయిన సమర్ చవాన్ ఉన్నట్టుండి అంత ఖరీదైన థార్ కారు ఎలా కొనగలిగాడనే దానిపై పోలీసులకు అనుమానం కలిగింది. అతడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా, అసలు నిజాన్ని అంగీకరించాడు. మామ ఇంట్లో తానే బంగారం దొంగిలించినట్లు, ఆ డబ్బుతోనే కారు కొన్నట్లు ఒప్పుకున్నాడు. సమర్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు అతడిని, అతని నుంచి చోరీ సొత్తు కొనుగోలు చేసిన స్వర్ణకారుడిని అరెస్ట్ చేశారు. నేరానికి ఉపయోగించిన సొమ్ముతో కొన్న మహీంద్రా థార్ కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. మేనల్లుడి ఘనకార్యంతో ఉమేశ్ కుటుంబం నివ్వెరపోయింది.

# మాదాపూర్‌లో విషాద ఘటన.. ఫ్యాన్‌కు ఉరేసుకుని మహిళా టెక్కీ ఆత్మహత్య

- పెళ్లికి నిరాకరించడంతోనే బలవన్మరణం అంటున్న పోలీసులు
- ఆత్మహత్యకు ముందు ప్రియుడికి వీడియో కాల్ చేసిన యువతి
- ఉత్తరప్రదేశ్‌కు చెందిన అర్చనా చౌదరిగా గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మాదాపూర్ పోలీసులు



**తొలివెలుగు, హైదరాబాద్ :** నగరంలోని ఐటీ కారిడార్ మాదాపూర్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని తన నివాసంలోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన అర్చనా చౌదరి మాలిక్‌గా పోలీసులు గుర్తించారు. పెళ్లికి ప్రియుడు నిరాకరించడంతోనే ఆమె ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నారని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మాదాపూర్‌లోని చంద్రానాయక్ తండా, ఎస్ఆర్ సద్గురు రెసిడెన్సీలో అర్చన నివాసం ఉంటున్నారు. ఆమె స్థానికంగా ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నారు. అర్చనకు ఉత్తరాఖండ్‌కు చెందిన భండారీ విమల్‌తో గత నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం ఉంది. అయితే, విమల్‌కు అప్పటికే వివాహం కాగా, భార్యతో విడాకుల ప్రక్రియ నడుస్తోంది. ఈ నేపథ్యంలో పెళ్లి చేసుకోవాలని అర్చన, విమల్‌పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో, విమల్ తన తల్లితో కలిసి చేర్యాలలో ఓ కార్యక్రమానికి వెళ్లినప్పుడు అర్చన అతనికి వీడియో కాల్ చేసింది. తన గదిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకుంటున్నట్లు చూపిస్తూ, తనను పెళ్లి చేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన విమల్ ఆమెకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందన రాలేదు. వెంటనే హుటాహుటిన ఆమె ఫ్లాట్‌కు చేరుకున్నాడు. అయితే, లోపలి నుంచి గడియ పెట్టి ఉండటంతో తలుపులు తెరుచుకోలేదు. వెంటనే విమల్ పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న మాదాపూర్ పోలీసులు తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించగా, అప్పటికే అర్చన ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆధారాలు సేకరించింది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు నేతృత్వంలో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. విమల్‌ను విచారించి మరిన్ని వివరాలు సేకరిస్తామని పోలీసులు తెలిపారు.

# నీటికుంటలో పడి ముగ్గురి మృతి.. మంచిర్యాల జిల్లా ఇందారంలో విషాదం

జైపూర్, అక్టోబర్ 25 : బట్టలు ఉతికేందుకు వెళ్లిన ఇద్దరు బాలికలు, ఓ మహిళ నీటికుంటలో మునిగి మృత్యువాతపడిన ఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా, ఖమ్మం మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు ఇందారం గ్రామ శివారులో గుడారాలు వేసుకుని గ్యాస్‌స్టౌవ్‌లు రిపేరు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం మోటం మణెమ్మ (24), మోటం కీర్తన (16)తో పాటు మదేని కావ్య (9) బట్టలు ఉతికేందుకు కుంటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు అక్కడికి వెళ్లి చూడగా.. నిర్జీవంగా కనిపించారు. మణెమ్మ కుటుంబం శనివారమే పెద్దపల్లి నుంచి ఇందారం వచ్చింది. మణెమ్మ.. కీర్తన వదినామరదళ్లు కాగా.. కావ్య మణెమ్మ కు వరుసకు చెల్లెలు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్త ఐఫోన్ డ్యుయో కోసం.. 53 పాత ఐఫోన్లతో యాపిల్ స్టోర్‌కు!

- దాదాపు 20 ఏళ్లుగా ఐఫోన్లను సేకరిస్తున్న దుబాయ్ నివాసి మహమ్మద్ షాకా
- తన సేకరణను తీసుకురావాలని యాపిల్ సిబ్బంది నుంచి ప్రత్యేక ఆహ్వానం
- యాపిల్ నుంచి కొత్తగా వచ్చిన ఐఫోన్ డ్యుయోను కొనుగోలు
- దుబాయ్‌లో వరుసగా మూడో ఏడాది తొలి కస్టమర్‌గా నిలిచిన షాకా



టెక్నాలజీ ప్రపంచంలో యాపిల్ ఉత్పత్తులకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కొత్త మోడల్ విడుదలైన ప్రతిసారీ అభిమానులు స్టోర్ల ముందు బారులు తీరుతారు. కానీ, దుబాయ్‌కు చెందిన ఓ వీరాభిమాని తన అభిమానాన్ని వినూత్నంగా ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించాడు. మహమ్మద్ షాకా అనే వ్యక్తి, యాపిల్ కొత్తగా విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యుయో'ను కొనుగోలు చేసేందుకు ఏకంగా తన వద్ద ఉన్న 53 పాత ఐఫోన్లతో స్టోర్‌కు వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఁకరాచీకి చెందిన మహమ్మద్ షాకా, ప్రస్తుతం దుబాయ్‌లో నివాసం ఉంటున్నాడు. గత 20 ఏళ్లుగా ఐఫోన్లను సేకరించడం అతని అభిరుచి. మొట్టమొదటి తరం ఐఫోన్ నుంచి ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ వరకు దాదాపు అన్ని మోడళ్లు అతని సేకరణలో ఉన్నాయి. కొన్ని మోడళ్లలో విభిన్న రంగుల వేరియంట్లను కూడా అతను భద్రపరిచాడు. అతని అభిరుచి గురించి తెలుసుకున్న యాపిల్ సిబ్బంది, కొత్త ఫోన్ డెలివరీకి ఒకరోజు ముందు షాకాను సంప్రదించారు. స్టోర్‌కు వచ్చేటప్పుడు తన పాత ఐఫోన్లను కూడా తీసుకురావాలని ప్రత్యేకంగా కోరారు. దీంతో, షాకా తన సేకరణలోని 53 ఫోన్లతో స్టోర్‌కు వెళ్లి, రెండు కొత్త ఐఫోన్ డ్యుయో యూనిట్లను అందుకున్నాడు. ఈ సందర్భంగా షాకా మాట్లాడుతూ.. ఐఫోన్లను సేకరించడం తనకు ఒక హాబీ మాత్రమే కాదని, అదొక ప్రతిష్ఠ అని తెలిపారు. తన వద్ద ఇతర బ్రాండ్ల ఫోన్లు కొన్ని ఉన్నప్పటికీ, యాపిల్ ఉత్పత్తులపైనే ప్రధానంగా దృష్టి సారిస్తానని చెప్పారు. కెమెరా, బ్యాటరీ, టచ్‌స్క్రీన్, సాఫ్ట్‌వేర్‌లో తరం మారేకొద్దీ వస్తున్న మార్పులను గమనించడం తనకు ఎంతో ఆసక్తినిస్తుందని వివరించారు. గత మూడేళ్లుగా ఫోల్డబుల్ ఐఫోన్ గురించిన వార్తలను తాను అనుసరిస్తున్నానని, చివరకు ఆ ఫోన్‌ను బుక్ చేసుకుని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని షాకా పేర్కొన్నారు. దుబాయ్‌లో యాపిల్ కొత్త ఉత్పత్తుల లాంచ్‌లో వరుసగా మూడో ఏడాది తొలి కస్టమర్‌గా నిలవడం ద్వారా తాను 'హ్యాట్రిక్' సాధించానని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాలిఫోర్నియాలో జరిగే యాపిల్ లాంచ్ ఈవెంట్‌కు తనను ఆహ్వానించి, తన అభిమానాన్ని గుర్తించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# గదిలో రూ. 85 లక్షల నకిలీ నోట్లు!

- నాగ్‌పూర్‌లో అద్దె గదిలో భారీగా నకిలీ కరెన్సీ స్వాధీనం
- సుమారు రూ. 85 లక్షల విలువైన ఫేక్ నోట్లను పట్టుకున్న పోలీసులు
- అద్దె చెల్లించకుండా పరారైన వ్యక్తి బాగోతాన్ని బయటపెట్టిన ఇంటి ఓనర్
- నిందితుడు ముంబైలో ఉన్నట్లు అనుమానం, గాలింపు చర్యలు ముమ్మరం



అద్దె చెల్లించకుండా ఓ వ్యక్తి నెలల తరబడి కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన ఇంటి యజమాని, పోలీసుల సమక్షంలో గది తాళాలు పగలగొట్టి చూడగా దిమ్మతిరిగే వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఆ గదిలో ఏకంగా రూ. 85 లక్షల విలువైన నకిలీ కరెన్సీని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ పరిధిలోని ఖర్బీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం.. పుష్పక్ కృష్ణ భండార్కర్ అనే వ్యక్తి సుమారు ఏడాదిన్నర క్రితం ఖర్బీ ప్రాంతంలో రమేశ్ అనే వ్యక్తి వద్ద ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. 2026 జనవరితో అతని అద్దె ఒప్పందం ముగిసింది. అయితే, ఆ తర్వాత ఒప్పందాన్ని పునరుద్ధరించుకోలేదు, గదిని ఖాళీ చేయలేదు. పైగా గత కొన్ని నెలలుగా అద్దె చెల్లించడం కూడా మానేశాడు. దీంతో ఇంటి యజమాని రమేశ్.. పుష్పక్‌ను గది ఖాళీ చేయమని కోరగా, అతను కత్తితో బెదిరించాడు. ఈ విషయమై రమేశ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, నాన్-కాగ్నిజబుల్ కేసు నమోదు చేశారు. ఆ తర్వాత పుష్పక్ గదికి తాళం వేసి ఎటో వెళ్లిపోయాడు. అతను తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన రమేశ్, పోలీసులకు సమాచారం అందించి వారి సమక్షంలో గది తాళాన్ని పగలగొట్టారు. లోపల చూడగా బకెట్‌లో కట్టలు కట్టలుగా నోట్లు, చెల్లాచెదురుగా పడి ఉన్న కాగితాలు, ఒక ప్రింటర్ కనిపించాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వాటిని పరిశీలించగా, అవి నకిలీ నోట్లని తేలింది. గదిలో లభించిన నకిలీ కరెన్సీని నోట్ల లెక్కింపు యంత్రం సహాయంతో లెక్కించగా, పూర్తిగా ముద్రించిన రూ. 500 నకిలీ నోట్లు సుమారు రూ. 37 లక్షల వరకు ఉన్నాయి. అలాగే, ఒక వైపు మాత్రమే ముద్రించి, మరోవైపు ఖాళీగా ఉన్న అసంపూర్తి నోట్ల విలువ సుమారు రూ. 48 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మొత్తం మీద సుమారు రూ. 85 లక్షల విలువైన నకిలీ కరెన్సీని, నోట్ల ముద్రణకు ఉపయోగించిన ప్రింటర్, ఇతర సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పుష్పక్ కృష్ణ భండార్కర్ ప్రస్తుతం ముంబైలో తలదాచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అతడిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ముంబై పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ భారీ నకిలీ కరెన్సీ దందా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# టోక్యో రైల్వే స్టేషన్‌లో మేకల డ్యూటీ.. ప్రయాణికులు ఫిదా!

- టోక్యో స్టేషన్‌లో కలుపు మొక్కల నివారణకు రంగంలోకి మేకలు
- పర్యావరణ హితంగా జపాన్ రైల్వే చేపట్టిన వినూత్న కార్యక్రమం
- పొక్కె, నగి అనే రెండు మేకలు ప్రయాణికులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి
- రసాయనాలు, యంత్రాల శబ్దానికి ప్రత్యామ్నాయంగా ఈ ఏర్పాటు
- స్థానికులకు ఆహ్లాదాన్ని పంచుతున్న ఈ మేకల జంట



జపాన్‌లోని టోక్యో నగరంలో ఉన్న యోత్సుయా రైల్వే స్టేషన్‌లో ఓ ఆసక్తికర దృశ్యం అందరినీ ఆకట్టుకుంటోంది. స్టేషన్ పరిసరాల్లో పెరిగిన కలుపు మొక్కలను తొలగించేందుకు ఈస్ట్ జపాన్ రైల్వే కంపెనీ (జేఆర్ ఈస్ట్) రెండు మేకలను నియమించుకుంది. ఈ పర్యావరణ హితమైన చొరవ ఇప్పుడు ప్రయాణికులకు, స్థానికులకు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతోంది. వివరాల్లోకి వెళితే.. యోత్సుయా స్టేషన్ సమీపంలోని గడ్డి భూమిలో పెరిగిన కలుపు మొక్కలను తినేందుకు పొక్కె, నగి అనే రెండు మేకలను రంగంలోకి దించారు. స్టేషన్ ఉద్యోగి ఒకరు ఇచ్చిన సలహాతో ఈ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అక్టోబర్ 9న విధుల్లో చేరిన ఈ మేకలు, డిసెంబర్ వరకు లేదా కలుపు మొత్తం పూర్తయ్యే వరకు ఇక్కడే పనిచేస్తాయి. రసాయన కలుపు సంహారకాలు వాడటం, యంత్రాలతో అధిక శబ్దం, కాలుష్యం వంటి సమస్యలకు ప్రత్యామ్నాయంగా మేకలను ఉపయోగించడం ఎంతో మేలని జేఆర్ ఈస్ట్ భావిస్తోంది.ఁఈ మేకల జంట కొద్ది రోజుల్లోనే స్థానికంగా పెద్ద ఆకర్షణగా మారింది. స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు, అటుగా వెళ్లే పాదచారులు, సమీప పాఠశాల విద్యార్థులు కాసేపు ఆగి వాటిని చూస్తూ మురిసిపోతున్నారు. వాటితో ఫొటోలు దిగుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. దీంతో స్టేషన్ పరిసరాల్లో ఓ పండుగ వాతావరణం నెలకొంది. నగరం మధ్యలో ఓ మినీ జూను చూసిన అనుభూతి కలుగుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ మేకల సంరక్షణ బాధ్యతను స్టేషన్ సిబ్బందే చూసుకుంటున్నారు. వాటికి బయటి ఆహారం పెట్టవద్దని, కేవలం కలుపు మొక్కలనే తినేలా చూడాలని ప్రయాణికులకు సూచించారు. పనికి పని, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు ఆహ్లాదం.. ఇలా ఒకే ఆలోచనతో మూడు ప్రయోజనాలు నెరవేరుతుండటంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. జపాన్ ప్రజల వినూత్న ఆలోచనలకు, ఆచరణాత్మక పరిష్కారాలకు ఈ సంఘటన ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది.



## నీళ్ల కంటే పెట్రోల్ చౌక.. భారతీయులకు వీసా ఫ్రీ.. ఈ చిన్న దేశం గురించి తెలుసా?

- నీళ్ల కంటే పెట్రోల్, డీజిల్ ధరలు తక్కువగా ఉండే దేశం బ్రూనై
- భారతీయులకు 3 రోజుల పాటు వీసా రహిత ప్రవేశానికి అనుమతి
- పౌరులకు పన్నులు లేవు, విద్య ఉచితం, వైద్యానికి కేవలం ఒక్క డాలర్
- నైట్ లైఫ్, రద్దీ లేని ప్రశాంత వాతావరణం, ప్రకృతి అందాలు ప్రధాన ఆకర్షణ
- అందుబాటులో చెన్నై నుంచి నేరుగా విమాన సర్వీసులు

ప్రపంచంలో ఎక్కడికెళ్లినా బాటిల్ వాటర్ కంటే పెట్రోల్ ధరే ఎక్కువగా ఉంటుంది. కానీ, ఆగ్నేయాసియాలోని ఓ చిన్న దేశంలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నం. అక్కడ లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలు.. బాటిల్ వాటర్ ధర కంటే చాలా తక్కువ. ఆ దేశమే బ్రూనై. ఇక్కడికి వెళ్లాలనుకునే భారతీయులకు మరో శుభవార్త ఏంటంటే.. 3 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చు. ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో బ్రూనై ఒకటి. ముడి చమురు, సహజ వాయువు నిల్వలే ఈ దేశ సంపదకు ప్రధాన ఆధారం. ఈ సంపద ఫలాలను ప్రభుత్వం తన పౌరులకు నేరుగా అందిస్తోంది. బ్రూనై పౌరులు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. వారికి విద్య దాదాపు ఉచితం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటే కేవలం 1 డాలర్ (సుమారు రూ. 83) చెల్లిస్తే చాలు. ప్రభుత్వం ఇంధనంపై భారీగా సబ్సిడీ ఇవ్వడంతో ధరలు అత్యంత చౌకగా ఉంటాయి. అయితే, ఓ ప్రముఖ ట్రావెల్ క్రియేటర్ అంకితా కుమార్ ప్రకారం.. తాను చూసిన ప్రదేశాల్లో ఇది అత్యంత ప్రశాంతమైన, 'బోరింగ్' దేశం. ఇక్కడ నగరాల్లో ఉండే సందడి, నైట్ లైఫ్ లాంటివి దాదాపుగా కనిపించవు. స్థానికులకు మద్యం అమ్మకాలపై నిషేధం ఉంది. రోడ్లపై ట్రాఫిక్ జామ్‌లు గానీ, జనసమూహాలు గానీ ఉండవు. దేశంలో 70 శాతం భూభాగం పచ్చని వర్షారణ్యాలతో నిండి ఉంటుంది. ఇక్కడి సుందరమైన మసీదులు, ప్రకృతి అందాలు పర్యాటకులను ప్రధానంగా ఆకర్షిస్తాయి. ప్రశాంత వాతావరణాన్ని కోరుకునే వారికి బ్రూనై ఒక చక్కటి పర్యాటక కేంద్రం. భారత్ నుంచి బ్రూనై వెళ్లాలనుకునే వారు చెన్నై నుంచి రాయల్ బ్రూనై ఎయిర్‌లైన్స్ ద్వారా నేరుగా వెళ్లొచ్చు. ప్రయాణ సమయం సుమారు 5 గంటలు పడుతుంది. ఇతర నగరాల నుంచి సింగపూర్ ఎయిర్‌లైన్స్, ఎయిర్‌ఏషియా, మలేషియా ఎయిర్‌లైన్స్ ద్వారా కనెక్టింగ్ విమానాలు అందుబాటులో ఉన్నాయి. ప్రయాణించే సీజన్‌ను బట్టి వన్-వే టికెట్ ధర సుమారు రూ. 17,000 నుంచి రూ. 21,000 వరకు ఉంటుంది.

## ఆగర్భ శత్రువులను సైతం పెళ్లి వేడుక కలుపుతుంది.. కానీ జగన్ మాత్రం..!: బుద్ధా వెంకన్న

- మేనకోడలు పెళ్లికి అడ్డుపడుతున్న కలియుగ కంసమామ జగన్ అంటూ బుద్ధా విమర్శలు
- దౌర్జన్యాలు, దాడులే వైసీపీ రాజకీయ అస్త్రాలని తీవ్ర విమర్శ
- 2021 స్థానిక ఎన్నికల్లో వైసీపీ విధ్వంసాలు సృష్టించిందన్న బుద్ధా
- ఓటమి భయంతోనే ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు కుట్రలని ఆరోపణ
- వేల నామినేషన్లు వేసి, అడ్డుకుంటున్నారని వైసీపీ దొంగ ఏడుపులు ఏడుస్తోందని ఎద్దేవా



**తొలివెలుగు, మంగళగిరి:** వైసీపీ అధినేత జగన్ తన సొంత మేనకోడలు పెళ్లికి అడ్డుపడుతూ కలియుగ కంసమామలా వ్యవహరిస్తున్నారని టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తండ్రి తర్వాత తండ్రిలాంటి మేనమామే దగ్గరుండి పెళ్లి చేయాల్సిన బాధ్యతను మరిచి, భద్రత పేరుతో వివాహ వేదికకు స్థలం ఇవ్వకుండా అడ్డుకోవడం జగన్ దుర్మార్గపు మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆగర్భ శత్రువులను సైతం పెళ్లి వేడుక కలుపుతుందని, కానీ వివాహ సంప్రదాయాలపై జగన్‌కు ఏమాత్రం నమ్మకం లేదని విమర్శించారు. ఆస్తి కోసం సొంత చెల్లిని, కన్నతల్లిని ఇంటి నుంచి గెంటేసిన వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరని, అలాంటి వ్యక్తికి మానవతా విలువలు ఎక్కడివని ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయ విలువలతో పాటు, కనీస కుటుంబ విలువలు కూడా లేవని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. దౌర్జన్యాలు, అక్రమాలు, దాడులే జగన్ కు తెలిసిన రాజకీయమని బుద్ధా వెంకన్న ఆరోపించారు. బిందెడు పాలలో విషపు చుక్క వేసినట్లు, రాష్ట్ర అభివృద్ధిలో జగన్ విషపు చుక్కలు వేశారని దుయ్యబట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుంటే, ఓటమి భయంతో అల్లర్లు సృష్టించి ఎన్నికలను అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఒకవైపు కూటమి పార్టీలకు పోటీగా వేల నామినేషన్లు దాఖలు చేసి, మరోవైపు తమను నామినేషన్లు వేయనీయడం లేదని దొంగ ఏడుపులు ఏడవడం వైసీపీకే చెల్లిందన్నారు. ఎంపీటీసీ స్థానాలకు 20,556, జడ్పీటీసీ స్థానాలకు 1,815 నామినేషన్లు వేసిన వైసీపీ, ఇప్పుడు గగ్గోలు పెట్టడం వారి డ్రామాలకు పరాకాష్ఠ అని మండిపడ్డారు. "దాడుల గురించి మాట్లాడే జగన్, 2020లో మాచర్లలో నాపై జరిగిన హత్యాయత్నాన్ని కూడా గుర్తుచేసుకోవాలి" అని బుద్ధా సూచించారు.

**2021 విధ్వంసకాండను మర్చిపోలేదు**

2021 స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని జగన్ చెప్పడం పచ్చి అబద్ధమని బుద్ధా వెంకన్న కొట్టిపారేశారు. ఆ ఎన్నికల్లో వైసీపీ సృష్టించిన విధ్వంసకాండను దేశం మొత్తం చూసిందని గుర్తుచేశారు. "2020లో మాచర్లలో నాపై, బోండా ఉమాపై, హైకోర్టు న్యాయమూర్తి పీఏ కిశోర్‌పై ఇనుప రాడ్లతో హత్యాయత్నానికి పాల్పడ్డారు. హిందూపురంలో కాంట్రాక్టింగ్ కేంద్రంపై, నెల్లూరు జిల్లా కావలిలో మా పార్టీ కార్యాలయంపై దాడులు చేశారు. పిఠాపురంలో ఏకంగా బ్యాలెట్ బాక్సులనే ఎత్తుకెళ్లిపోయారు. గుంటూరులోని మారెళ్ళవారిపాలెంలో రిగ్గింగ్ ఓట్లు వేసుకుంది మీరు కాదా?" అని ప్రశ్నించారు.ఆ ఎన్నికల్లో బలవంతంగా 1,045 మంది టీడీపీ అభ్యర్థులతో నామినేషన్లు ఉపసంహరింపజేశారని, 322 అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. 182 చోట్ల ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, 48 హత్యాయత్నాలు, 3 హత్యలకు పాల్పడి.. ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని ఇప్పుడు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు.

# హై బీపీకి కొత్త చికిత్స.. చెవికి చిన్న క్లిప్‌తో నియంత్రణ!

- అధిక రక్తపోటు నియంత్రణకు చెవికి అమర్చే కొత్త పరికరం
- చెవిలోని నరాలకు విద్యుత్ సంకేతాలు పంపి బీపీ నియంత్రణ
- ప్రయోగాల్లో సాధారణ రోగులపై గణనీయమైన ప్రభావం చూపలేదు
- మందులకు లొంగని తీవ్ర బీపీ రోగుల్లో మాత్రం సానుకూల ఫలితాలు
- ఇది ఇంకా ప్రయోగ దశలోనే ఉందని, మరిన్ని పరిశోధనలు అవసరమని వెల్లడి



మందులతో అదుపులోకి రాని అధిక రక్తపోటు (హై బీపీ) సమస్యకు ఒక కొత్త, సులభమైన పరిష్కారాన్ని కనుగొనే దిశగా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. శస్త్రచికిత్స అవసరం లేకుండా, చెవికి అమర్చే ఒక చిన్న పరికరం ద్వారా బీపీని నియంత్రించే టెక్నాలజీపై వారు పరిశోధనలు చేస్తున్నారు. లండన్‌లోని క్వీన్ మేరీ యూనివర్సిటీ పరిశోధకులు ఈ ప్రయోగాలకు నేతృత్వం వహించారు. ఈ అధ్యయన వివరాలు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్ 'హైపర్‌టెన్షన్'లో ప్రచురితమయ్యాయి.

**పరికరం ఎలా పనిచేస్తుంది?**

ఈ టెక్నాలజీని "ట్రాన్స్‌క్యుటేనియస్ అటానమిక్ న్యూరోమాడ్యులేషన్ (టాచీ)" అని పిలుస్తున్నారు. ఇది చేతిలో ఇమిడిపోయే ఒక చిన్న పరికరం. దీనికి ఉండే రెండు చిన్న క్లిప్‌లను చెవి బయట ఉండే మృదులాస్థి (ట్రాగస్) భాగానికి తగిలించాలి. ఈ క్లిప్‌ల ద్వారా తక్కువ స్థాయి విద్యుత్ సంకేతాలను పంపి, శరీరంలోని రక్తపోటు, జీర్ణక్రియ వంటివాటిని నియంత్రించే అటానమిక్ నాడీ వ్యవస్థను ప్రభావితం చేయడమే దీని లక్ష్యం. అఫెరెంట్ మెడికల్ సొల్యూషన్స్ సంస్థ ఈ పరికరాన్ని అభివృద్ధి చేసింది. రోగులు దీన్ని ఇంట్లోనే సొంతంగా వాడుకునేలా రూపొందించారు.

**పరిశోధనలో ఏం తేలింది?**

ఈ పరిశోధనలో భాగంగా, ఇప్పటికే బీపీ మందులు వాడుతున్నా రక్తపోటు అదుపులో లేని 63 మందిని ఎంపికచేశారు. వారిని రెండు గ్రూపులుగా విభజించి, ఒక గ్రూపుకు యాక్టివ్ పరికరాన్ని, మరో గ్రూపుకు డమ్మీ (ప్లేసిబో) పరికరాన్ని ఇచ్చారు. అయితే, మొత్తం మీద చూసినప్పుడు డమ్మీ పరికరం వాడిన వారితో పోలిస్తే, యాక్టివ్ పరికరం వాడిన వారిలో బీపీ గణనీయంగా తగ్గినట్లు ఆధారాలు లభించలేదు. అయితే, మందులకు ఏమాత్రం లొంగని తీవ్రమైన రక్తపోటు ఉన్న రోగులలో మాత్రం సానుకూల ఫలితాలు కనిపించాయి. యాక్టివ్ పరికరం వాడిన వారిలో బీపీ స్పష్టంగా తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ పరికరం సురక్షితమని, వాడటానికి సులువుగా ఉందని తేలింది. ఈ పరిశోధనలకు నేతృత్వం వహించిన డాక్టర్ అజయ్ గుప్తా మాట్లాడుతూ.. "ఇది చాలా ఆసక్తికరమైన సాంకేతికత. భవిష్యత్తులో లక్షలాది మందికి తక్కువ ఖర్చుతో పరిష్కారం చూపగలదు. అయితే, దీని సామర్థ్యాన్ని పూర్తిగా నిర్ధారించడానికి, ఎవరికి ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందో తెలుసుకోవడానికి మరిన్ని పెద్ద అధ్యయనాలు అవసరం" అని స్పష్టం చేశారు. తీవ్రమైన బీపీ రోగులకు ఇది ఒక ఆశాకిరణంగా కనిపిస్తున్నప్పటికీ, ఇది ఇంకా ప్రయోగ దశలోనే ఉందని, రోజూ వాడే బీపీ మాత్రలకు ప్రత్యామ్నాయంగా సిఫార్సు చేయడానికి ముందు మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు.

# మెదడు ఆరోగ్యాన్ని కళ్లు, చెవులు చెప్పేస్తాయి!



- కళ్లు, చెవుల ద్వారా మెదడు పనితీరు క్షీణతను ముందే గుర్తించవచ్చు
- కంటిలోని రెటీనా, మెదడు కణజాలంతో సమానమని నిపుణుల వెల్లడి
- వినికిడి లోపం డిమెన్షియాకు ఒక ప్రధాన కారణంగా అధ్యయనాల్లో గుర్తింపు
- డయాబెటిస్, అధిక రక్తపోటు కంటి, చెవిలోని సున్నితమైన రక్తనాళాలను దెబ్బతీస్తాయి
- నిపుణుల సలహాతో క్రమం తప్పకుండా రెటీనా, వినికిడి పరీక్షలు అవసరం

మన ఆరోగ్యం గురించి తెలుసుకోవాలంటే రక్తపోటు, షుగర్ లెవెల్స్ మాత్రమే కాదు, మన కళ్లు, చెవులు కూడా కీలకమైన సూచికలని ఆధునిక వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. మెదడు పనితీరు క్షీణించడం, డయాబెటిస్, రక్తనాళాల సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల లక్షణాలు బయటపడటానికి ఏళ్ల ముందే మన కళ్లు, చెవులలో తొలి సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కన్ను.. మెదడుకు కిటికీ లాంటిది**

కంటిలోని రెటీనా పొర, పిండ దశలో మెదడుతో పాటు ఒకే కణజాలం నుంచి ఏర్పడుతుంది. అందుకే రెటీనాను "బయటకు కనిపించే మెదడు భాగం"గా నిపుణులు అభివర్ణిస్తారు. మన శరీరంలో నరాలను, సూక్ష్మ రక్తనాళాలను నేరుగా చూడగలిగే ఏకైక ప్రదేశం రెటీనా. 'ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ (రాజు)' అనే పరీక్ష ద్వారా కేవలం రెండు నిమిషాల్లో రెటీనాలోని నరాల పొరల మందాన్ని అత్యంత కచ్చితంగా కొలవవచ్చు. ద30,000 మంది ఆరోగ్యవంతులపై బ్రిటన్‌లో జరిపిన ఒక అధ్యయనంలో, రెటీనా నరాల పొర పలుచగా ఉన్నవారిలో భవిష్యత్తులో జ్ఞాపకశక్తి, తార్కిక సామర్థ్యాలు క్షీణించే ప్రమాదం దాదాపు రెండు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. డయాబెటిస్, అధిక రక్తపోటు వల్ల కలిగే మార్పులు మొదటగా రెటీనాలోనే కనిపిస్తాయి.

**వినికిడి లోపం, మెదడుపై ప్రభావం**

వినికిడి లోపం సాధారణంగా నెమ్మదిగా మొదలవుతుంది. మొదట అధిక పౌనఃపున్యం (ఫ్లఅస్త్రఫ్ట టతీవనబవఅఎివం) ఉన్న అక్షరాలు, ముఖ్యంగా హల్లులు సరిగా వినపడవు. దీంతో మాటలు వినపడినా, స్పష్టత కొరవడుతుంది. దీనిని అధిగమించేందుకు మెదడు తన శక్తిని ఎక్కువగా వినియోగించాల్సి వస్తుంది. ఫలితంగా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత వంటి ఇతర ముఖ్యమైన పనుల నుంచి మెదడు శక్తి పక్కకు మళ్లుతుంది. ఇది కాలక్రమేణా సామాజికంగా ఒంటరితనానికి దారితీస్తుంది. 2024 లాన్సెట్ కమిషన్ నివేదిక ప్రకారం, డిమెన్షియా కేసులలో 45% వరకు మనం మార్చుకోగల 14 కారణాలతో ముడిపడి ఉన్నాయి. అందులో మధ్యవయసులో వచ్చే వినికిడి లోపం వాటా సుమారు 7% ఉండటం గమనార్హం. ఇది డిమెన్షియాకు అతిపెద్ద కారణాలలో ఒకటిగా నిలిచింది.

**భారత్‌లో పెరుగుతున్న ముప్పు**

భారత్‌లో 10 కోట్ల మందికి పైగా డయాబెటిస్, అధిక రక్తపోటు సమస్యలతో బాధపడుతున్నారు. ఈ రెండు వ్యాధులు కంటిలోని రెటీనాకు, చెవిలోని కాక్లియాకు రక్తాన్ని సరఫరా చేసే అతి సూక్ష్మమైన రక్తనాళాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. డయాబెటిక్ రెటినోపతీ లక్షణాలు చాలాకాలం వరకు బయటపడవు. అవి తెలిసేసరికే దృష్టికి నష్టం జరిగిపోతుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు ఏటా తప్పనిసరిగా రెటీనా పరీక్ష చేయించుకోవాలి. డయాబెటిస్ ఉన్నవారిలో వినికిడి లోపం వచ్చే ప్రమాదం కూడా రెండింతలు ఎక్కువ.

**ఆచరణీయమైన సలహాలు**

నిపుణుల ప్రకారం, 30-40 ఏళ్ల వయసులో ప్రతి ఒక్కరూ బేస్‌లైన్ రెటినల్ స్కాన్, పూర్తిస్థాయి వినికిడి పరీక్ష చేయించుకోవాలి. ఆ తర్వాత ప్రతి 3-5 ఏళ్లకు ఒకసారి పునఃపరీక్ష అవసరం. డయాబెటిస్, అధిక రక్తపోటు, కుటుంబంలో గ్లకోమా చరిత్ర ఉన్నవారు ఏటా ఈ పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. చెవుల రక్షణకు ఇయర్‌ఫోన్స్‌ను 60% కంటే తక్కువ వాల్యూమ్‌తో 60 నిమిషాలకు మించి వాడకపోవడం (60/60 నియమం) మంచిది. రక్తంలో చక్కెర, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం, ధూమపానం మానేయడం వంటివి చాలా ముఖ్యం. సమస్యలు గుర్తించిన వెంటనే కళ్లద్దాలు, వినికిడి పరికరాలు వాడటానికి సంకోచించకూడదు. రక్తపోటు, చక్కెర స్థాయిల వలె, రెటీనా నరాల మందం, వినికిడి సామర్థ్యం కూడా మన సంపూర్ణ ఆరోగ్యానికి కీలకమైన కొలమానాలని గుర్తుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

# "మేం ఏం తప్పు చేశాం?".. యూరప్ లో భారత జంటకు రూ.13 వేల ఫైన్

- ఫ్రాన్స్‌లో భారత ట్రావెల్ క్రియేటర్ల జంటకు చేదు అనుభవం
- ట్రామ్ టికెట్ వాలిడేట్ చేయనందుకు రూ.13,000 జరిమానా
- తాము పర్యాటకులమని చెప్పినా కనికరించని టికెట్ ఇన్‌స్పెక్టర్
- యూరప్ దేశాల్లో పర్యాటకులు ఎదుర్కొంటున్న సాధారణ సమస్య ఇది
- ప్రయాణానికి ముందు టికెట్ వాలిడేట్ తప్పనిసరి అని నిపుణుల సూచన



యూరప్ యాత్ర ఎంతో మధురంగా ఉంటుందని ఊహించుకున్న ఓ భారత జంటకు ఫ్రాన్స్‌లో ఊహించని షాక్ తగిలింది. కేవలం రూ.300 విలువైన ట్రామ్ టికెట్ విషయంలో జరిగిన ఒక చిన్న పొరపాటుకు, ఏకంగా రూ.13,000 జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఈ సంఘటన యూరప్ పర్యటనకు వెళ్లే వారికి ఒక ముఖ్యమైన హెచ్చరికగా నిలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. వంచ, సాక్షమ్ అనే భారత ట్రావెల్ క్రియేటర్ల జంట (ఏజూఫ్ష్ఘుఅఎజూఘుంంజూశీతీం ఇన్‌స్టాగ్రామ్ పేజీ ద్వారా ప్రసిద్ధులు) తమ మొదటి యూరప్ ట్రిప్‌లో భాగంగా ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌కు చేరుకున్నారు. అక్కడ ప్రయాణం కోసం ఒక వెండింగ్ మెషీన్ నుంచి ట్రామ్ టికెట్ కొనుగోలు చేశారు. అయితే, ఆ టికెట్‌ను పక్కనే ఉన్న చిన్న కియోస్క్ వద్ద ట్యాప్ చేసి "వాలిడేట్" చేయాలన్న నిబంధన వారికి తెలియదు. దీంతో వారు నేరుగా ట్రామ్ ఎక్కేశారు. రెండు స్టాప్‌లు దాటిన తర్వాత ఒక టికెట్ ఇన్‌స్పెక్టర్ వారి వద్దకు వచ్చి టికెట్లను తనిఖీ చేశారు. వారు టికెట్ చూపించినా, అది వాలిడేట్ చేయనందున చెల్లదని చెప్పి, అక్కడికక్కడే భారీ జరిమానా విధించారు. తాము పర్యాటకులమని, నిబంధన తెలియక పొరపాటు జరిగిందని, కావాలని చేయలేదని వారు ఎంతగానో వివరించే ప్రయత్నం చేశారు. తామేమీ తప్పు చేయలేదని వాదించారు. తమ వద్ద ఉన్న బుకింగ్స్ చూపించి, తమ ఎయిర్‌బీఎన్‌బీ హోస్ట్‌తో కూడా మాట్లాడించారు. అయినప్పటికీ, అధికారి కనికరించకుండా పూర్తి జరిమానా మొత్తాన్ని వసూలు చేశారు. ఈ అనుభవాన్ని వారు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో రూపంలో పంచుకోగా, అది వైరల్‌గా మారింది. ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో ఇది సర్వసాధారణమని, టికెట్ కొని వాలిడేట్ చేయకపోతే భారీ జరిమానాలు తప్పవని పలువురు కామెంట్ల రూపంలో తెలిపారు. సరైన సూచనలు లేకపోవడం, ఫైన్‌ల ద్వారా ఇన్‌స్పెక్టర్లకు ప్రోత్సాహకాలు ఉండటం వంటివి ఈ సమస్యకు కారణమని కొందరు అభిప్రాయపడ్డారు. ఫ్రాన్స్ సహా పలు యూరప్ దేశాల్లో ప్రజా రవాణా వ్యవస్థలో టికెట్ కొనడం ఒక ఎత్తయితే, దానిని ప్రయాణానికి ముందు కచ్చితంగా వాలిడేట్ (స్టాంప్ లేదా ట్యాప్) చేయడం మరో ముఖ్యమైన నిబంధన. ఈ విషయం తెలియక ఎంతో మంది పర్యాటకులు ఇలా ఆర్థికంగా నష్టపోతున్నారు. కాబట్టి, యూరప్‌కు వెళ్లే ప్రయాణికులు స్థానిక రవాణా నిబంధనలను ముందుగానే తెలుసుకొని, జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

# అప్పర్ లేయర్‌లోనే టాటా సన్స్

## అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీగా కొనసాగింపు

### ఆర్‌బీఐ తాజా జాబితాలో 17 కంపెనీలు




ముంబై: ఆర్‌బీఐ తాజాగా విడుదల చేసిన అప్పర్‌లేయర్ నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల(ఎన్‌బీఎఫ్‌సీలు)ల జాబితాలో టాటా సన్స్‌కు మరోసారి చోటిచ్చింది. ఎన్‌బీఎఫ్‌సీ రిజి?రస్టేషన్‌ను వొదులుకునేందుకు టాటా సన్స్ చేసుకున్న దరఖాస్తు పరిశీలనలో ఉన్నప్పటికీ అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీ హోదాను కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ పేర్కొంది. అయితే ఈ అంశం టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ డీరిజిస్ట్రేషన్‌కు అడ్డంకికాబోదని స్పష్టం చేసింది. నిజానికి 2022లో టాటా సన్స్ అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీగా గుర్తింపు పొందింది. దీంతో మరింత కఠిన నియంత్రణా సంబంధ నిబంధనలను కంపెనీ పాటించవలసి ఉంటుంది. నియమిత కాలంలో స్టాక్ ఎక్ష్?స్చంజీలలో లిస్టింగ్‌సహా.. కార్పొరేట్ గవర్నెన్స్, కనీస మూలధనం, రిస్కుల నిర్వహణ తదితర అంశాలలో నిబంధనలు అమలు చేయవలసి ఉంటుంది. అయితే కంపెనీ పునర్వ్యవస్థీకరణపై దృష్టి పెట్టడంతో ఆర్‌బీఐ గుర్తింపునుంచి మినహాయింపును కోరుతోంది. దీనిలో భాగంగా ఇన్వెస్ట్‌మెంట్ కార్యకలాపాలను విడదీయడం, రుణాలను తగ్గించుకోవడం, ఫైనాన్షియల్ సర?వసుల బిజినెస్ విభాగాలను పునర్వ్యవస్థీకరించడం తదితరాలను చేపట్టింది. ఇతర ఎన్‌బీఎఫ్‌సీలతో పోలిస్తే కంపెనీ ప్రధానంగా టాటా గ్రూప్‌లో పెట్టుబడుల నిర్వహణతో హోల్డింగ్ దిగ్గజంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయం విదితమే.

**తాజా జాబితా ఇదీ..**

ఆర్‌బీఐ 17 కంపెలతో తాజా జాబితాను విడుదల చేసింది. టాటా సన్స్‌సహా.. పీఎస్‌యూలు ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ, ఐఆర్‌ఎఫ్‌సీ, హడ్కో చేరాయి. ఇంకా ఈ జాబితాలో డిపాజిట్లు స్వీకరించే ఎన్‌బీఎఫ్‌సీలు.. బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్ అండ్ హౌసింగ్, ఎల్‌ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఉన్నాయి. డిపాజిట్లు స్వీకరించని ఎన్‌బీఎఫ్‌సీ జాబితాలో టాటా క్యాపిటల్, చోళమండలం ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్, ఏబీ క్యాపిటల్, ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్, పిరమల్ ఫైనాన్స్‌కు చోటు లభించింది. కాగా.. ఇంతక్రితం ప్రకటించిన జాబితాలో పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్, సమ్మాన్ క్యాపిటల్‌కు అప్పర్‌లేయర్ ఎన్‌బీఎఫ్‌సీ గుర్తింపు ఇచ్చినప్పటికీ నిబంధనలు పాటించలేదని ఆర్‌బీఐ పేర్కొంది. అయితే వీటిని ఈ జాబితాలో కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది.

# బంగారం, వెండి కొనుగోళ్లకు కొత్త పోర్టల్




హైదరాబాద్: టెక్, ఈ--కామర్స్ సంస్థ నిహార్ ఇన్ఫో గ్లోబల్ తాజాగా పసిడి, వెండి కొనుగోళ్లకు సంబంధించి గోల్డ్‌ఎన్‌సిల్వర్.షాప్ పోర్టల్‌ను సరికొత్తగా తీర్చిదిద్దింది. భౌతిక, డిజిటల్, ఈటీఎఫ్‌ల రూపంలో బంగారం, వెండి నాణేలు, కడ్డీలు మొదలైన వాటిని పారదర్శకమైన విధంగా ఒకే చోట కొనుగోలు చేసేందుకు ఇది ఉపయోగపడుతుందని సంస్థ డైరెక్టర్ బీఎస్‌ఎన్ సూర్యనారాయణ తెలిపారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తుండగా, డిసెంబర్ ఆఖరు నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. దీనికోసం ఎంఎంటీసీ--పీఏఎంపీ, ఆగ్మంట్, జిరోధా మొదలైన సంస్థలతో జట్టు కట్టినట్లు ఆయన వివరించారు. దీని ద్వారా ఆర్థిక సంస్థలతో కలిసి పసిడి రుణాలను కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి నాటికి యాప్ వెర్షన్ కూడా తేనున్నట్లు పేర్కొన్నారు.

# రోల్స్-రాయిస్‌తో రిలయన్స్ జట్టు

న్యూఢిలీ: రిలయన్స్ ఇండస్ట్రీస్..బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ఏరో ఇంజిన్ తయారీ దిగ్గజం రోల్స్-రాయిస్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా స్టెల్త్ యుద్ధ విమాన ప్రాజెక్టైన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ) కోసం స్వదేశీయ యుద్ధ విమాన ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నాయి. భారత్‌లో ప్రత్యేకంగా ఒక ఏరోస్పేస్ గ్యాస్ టర్బైన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే అవకాశాలను ఇరు సంస్థలు పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నాయి. ఈ కేంద్రం ద్వారా యుద్ధ విమాన ఇంజిన్ల డిజైన్, అభివృద్ధి, తయారీ, టెస్టింగ్, ఉత్పత్తి నిర్వహణ వంటి అన్ని కార్యకలాపాలను దేశీయంగా చేపట్టాలనే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సందర్భంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ మాట్లాడుతూ..కీలకమైన సాంకేతికతల్లో స్వయం సమృద్ధి సాధించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రోల్స్-రాయిస్..రిలయన్స్ సామర్థ్యాలను కలిపి ప్రపంచస్థాయి ఏరో ఇంజిన్ వ్యవస్థ నెలకొల్పబోతున్నట్టు ప్రకటించారు.




# భగ్గుమన్న టోకు ధరల సూచీ



జూలై నెలలో 9.78 శాతంగా నమోదు..

న్యూఢిల్లీ, ఆగస్టు 14: టోకు ధరల సూచీ కూడా రివ్వున ఎగిసింది. చమురు, ఆహార పదార్థాల ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ జూలై నెలకుగాను టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 9.78 శాతంగా నమోదైంది. జూన్ నెలలో నమోదైన 9.87 శాతం కంటే స్వల్పంగా తగ్గినప్పటికీ కిందటేడాదితో పోలిస్తే మాత్రం భారీగా పెరిగింది. గత తొమ్మిది నెలలుగా పెరుగుతూ వచ్చిన టోకు ధరల సూచీ మాత్రం తొలిసారిగా స్వల్పంగా తగ్గడం విశేషం. అయినప్పటికీ గరిష్ఠ స్థాయిలోనే కదలాడుతుండటం సామాన్యుడిని కలవరానికి గురి చేస్తున్నది. చమురు, విద్యుత్, ప్రాథమిక వస్తువులు, తయారీ ప్రొడక్ట్‌ల ధరల సూచీ తగ్గుముఖం పట్టడం వల్లనే టోకు ధరల సూచీ తగ్గిందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మినరల్స్, ఆహార పదార్థాలు, తయారీ, ఆహారేతర ఉత్పత్తులు, కెమికల్స్ ధరలు తగ్గడం కూడా మరో కారణమని పేర్కొంది.

**తయారీ ఉత్పత్తులు మరింత పైకి**

హోల్‌సేల్ చమురు, పవర్ ధరల సూచీ 27.41 శాతం నుంచి 20 శాతానికి తగ్గగా.. ఆహార పదార్థాలు స్వల్పంగా తగ్గి 5.44 శాతానికి పరిమితమైంది. కానీ తయారీ ఉత్పత్తుల ధరల సూచీ మాత్రం 7.48 శాతం నుంచి 8.29 శాతానికి ఎగబాకినట్లు తన నెల సమీక్షలో వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ వారం మొదట్లో రిటైల్ ధరల సూచీ గణాంకాలు విడుదలయ్యాయి. జూలై నెలకుగాను 4.45 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాల గరిష్ఠ ధరల కారణంగా జూన్‌లో 4.38 శాతంగా ఉన్న రిటైల్ ధరల సూచీ ఆ మరుసటి నెలలో భారీగా పెరిగింది. ధరల సూచీ గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్నదన్న ముందస్తు అంచనాతో రిజర్వు బ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. అలాగే ద్రవ్యోల్బణాన్ని 5 శాతంగా అంచనావేసింది. ప్రపంచవ్యాప్తంగా ధరలు పెరిగినప్పటికీ, దేశీయంగా ధరల సూచీ మాత్రం తగ్గుముఖం పట్టిందని బార్‌క్లేస్ తన రీసర్చ్ నోట్‌లో వెల్లడించింది.

**చమురు ధరలు గరిష్ఠ స్థాయిలోనే..**

చమురు ధరలు గరిష్ఠస్థాయిలోనే కదలాడుతున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ప్రారంభమైన ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు క్రూడాయిల్ ధరలు 100 డాలర్ల స్థాయిలోనే కదలాడాయి. ప్రస్తుతం 70-80 డాలర్ల స్థాయిలో ఉన్నప్పటికీ ఇది కూడా గరిష్ఠ స్థాయేనని విశ్లేషకులు వెల్లడించారు. జూలైలో టోకుధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం స్వల్పంగా మాత్రమే తగ్గింది. ఇది పూర్తిగా ఇంధనం, విద్యుత్ విభాగం కారణంగానే జరిగింది. అదే సమయంలో జూన్‌తో పోలిస్తే మిగిలిన అన్ని విభాగాల ధరల సూచీ మరింత పెరిగింది. ఇది ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుత నెలలో ధరల సూచీ 9.5 శాతం కంటే తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నది. అయినప్పటికీ, ఈ ఏడాది చివరినాటికి ద్రవ్యోల్బణం అధికంగా ఉండే అవకాశాలు మెండుగావున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరంలో సగటున 8.5 శాతంగా ఉంటుందని అంచనా.




# పల్లెటూరి యువకుడి నుంచి నాసాతో ఒప్పందం వరకు..

మిగిలినవారి కంటే భిన్నంగా ఆలోచించేవారు ఏకాగ్రతతో శ్రమిస్తే అద్భుతాలు సాధించవచ్చు.. ఎక్కడో మారుమూల.. కరెంటు కోతలే తప్ప ఇంటర్నెట్ మొహమెరుగని పల్లెటూరులో పుట్టినవాడు స్టార్టప్ మొదలుపెట్టాడు. మొదలుపెట్టడమే కాదు.. ప్రపంచ అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాతో ఒప్పందం కూడా కుదుర్చుకున్నాడు. కర్ణాటకలోని చిక్కమంగళూరు జిల్లా అల్దూర్ గ్రామానికి చెందిన అవైస్ అహ్మద్ (28) చిన్నప్పటి నుంచి పేదరికంలోనే పెరిగాడు. తనతోటి స్నేహితులు సినిమాలు, ఇన్‌స్టాగ్రామ్‌లను తెగచూస్తుంటే, అహ్మద్ మాత్రం తన తండ్రి తెచ్చిన సైన్స్ పుస్తకాలను తిరగేశాడు. బిట్స్ పిలానీలో చదివే అవకాశం పొందాడు. బిట్స్ పిలానీలో చదువుతున్న రోజుల్లో అహ్మద్ కొన్ని ఉపగ్రహ ప్రాజెక్టులలో పాల్గొన్నాడు. పంటల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి అవసరమైన ఖచ్చితమైన ఉపగ్రహ డేటా అందుబాటులో లేదన్న విషయాన్ని అహ్మద్ గ్రహించాడు. తన స్నేహితుడు క్షితిజ్ ఖండేల్‌వాల్‌తో కలిసి 2019లో 'పిక్సల్' పేరిట స్పేస్ టెక్ స్టార్టప్‌ను ప్రారంభించాడు. అనతికాలంలోనే ఈ స్టార్టప్ పంటల ఆరోగ్యం, కాలుష్యం, మీథేన్ లీకులు, పర్యావరణ మార్పులను అత్యంత సూక్ష్మంగా గుర్తించడం వంటి కోణాల్లో అభివృద్ధి చేసిన హైపర్ స్పెక్ట్రల్ ఉపగ్రహాలు నాసా దృష్టిని ఆకర్షించాయి. ఈ సాంకేతికతను గుర్తించిన నాసా జియోలాజికల్ రీసెర్చ్ కోసం పిక్సల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. అలా నాసాతో అధికారికంగా పని చేసిన తొలి భారతీయ ప్రైవేట్ స్పేస్ స్టార్టప్‌గా పిక్సల్ సంస్థ నిలిచింది.

# కోత లేకుండానే.. కేవలం 10 నిమిషాల్లో మెదడులో చిప్ అమరిక!



బీజింగ్: టెక్నాలజీ రంగంలో చైనా మరో సంచలనానికి తెరతీసింది. ఎలన్ మస్క్‌కు చెందిన 'న్యూరాలింక్' వంటి సంస్థలు పుర్రెను తెరిచి మెదడులో చిప్‌లను అమర్చే సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, అత్యంత సులభమైన, తక్కువ రిస్క్ ఉన్న సరికొత్త బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నాయి. షాంఘైకి చెందిన 'స్టైర్‌మెడ్ టెక్నాలజీ' అనే స్టార్టప్ సంస్థ, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధకులతో కలిసి పుర్రెను తెరవకుండానే మెదడులో చిప్‌ను అమర్చే సరికొత్త విధానంపై పరిశోధనలు చేస్తోంది. ఈ పద్ధతిలో మెదడుపై నేరుగా సర్జరీ చేయడం లాంటి పెద్ద ప్రమాదాలకు తావు ఉండదు. వైద్యులు మెడలోని రక్తనాళం ద్వారా ఈ చిన్న పరికరాన్ని లోపలికి పంపి, రక్తనాళాల వ్యవస్థ గుండా దానిని నేరుగా మెదడులోని నిర్దేశిత ప్రాంతానికి చేరుస్తారు. ఆ తర్వాత ఆ డివైస్‌ను రక్తనాళం గోడ వెలుపల సురక్షితంగా ఉంచుతారు. బీజింగ్ క్యాపిటల్ మెడికల్ యూనివర్సిటీకి చెందిన జ్సువాన్వు హాస్పిటల్ వైద్యుడు దువాన్ వాన్ రు మాట్లాడుతూ.. తగిన అనుభవమున్న సర్జన్ ఈ పరికరాన్ని కేవలం 10 నిమిషాల్లోనే సరైన స్థానంలో అమర్చగలరని తెలిపారు. ఈ సరికొత్త విధానాన్ని ఇప్పటివరకు గొర్రెలపై విజయవంతంగా పరీక్షించారు. త్వరలోనే మానవులపై కూడా క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఒకవేళ ఏవైనా సమస్యలు తలెత్తితే నెల రోజుల్లోపు ఆ ఇంప్లాంట్‌ను సులభంగా వెనక్కి తీసుకోవచ్చని పరిశోధకులు వెల్లడించారు. పక్షవాతం, వెన్నుముక గాయాలు లేదా ఇతర తీవ్రమైన నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతూ తమ అవయవాలను కదిలించలేని వారికి ఈ టెక్నాలజీ ఒక వరంలా మారనుంది. మెదడు ఇచ్చే సంకేతాలను ఈ చిప్ ద్వారా కంప్యూటర్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు చేరవేయడం ద్వారా వారు తమ ఆలోచనల ద్వారానే డివైయర్లను కంట్రోల్ చేయవచ్చు. అలీబాబా, టెన్సెంట్ వంటి దిగ్గజ కంపెనీల పెట్టుబడులతో ముందుకు వెళ్తున్న ఈ టెక్నాలజీ, రాబోయే రోజుల్లో న్యూరో టెక్నాలజీ రంగంలో విప్లవాత్మక మార్పులు సృష్టిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# 'ఎంపీ డెవలపర్స్' బ్రాండ్ అంబాసిడర్‌గా సమంత




దక్షిణాది చిత్రసీమలో ప్రముఖ కథానాయికగా గుర్తింపు పొందిన నటి సమంత కొత్త బాధ్యతలను స్వీకరించారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ నిర్మాణ సంస్థ 'ఎంపీ డెవలపర్స్'(వీూ ఐవజవశ్రీశీజూవతీం) తమ అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా సమంతను నియమించినట్లు ప్రకటించింది. ఈ భాగస్వామ్యానికి ఒక ప్రత్యేకమైన, భావోద్వేగ అనుబంధం ఉందని కంపెనీ చెప్పింది. ఎంపీ డెవలపర్స్ సంస్థ ప్రస్థానం, నటి సమంత కెరీర్.. రెండూ చెన్నైలోని పల్లవరం ప్రాంతం నుంచే ప్రారంభం కావడం విశేషం. చెన్నై మూలాల నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించే దిశగా సాగుతున్న తమ ప్రయాణానికి సమంత చేరిక కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

**14 ఏళ్ల విశ్వసనీయత.. 250కి పైగా ప్రాజెక్టులు**

కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం.. 2012లో స్థాపించిన ఎంపీ డెవలపర్స్ గత 14 ఏళ్ల కాలంలో రియల్ ఎస్టేట్ రంగంలో విశేష పురోగతిని సాధించింది. ఇప్పటివరకు 250కి పైగా నివాస ప్రాజెక్టులను పూర్తి చేసింది. 3,000 కంటే ఎక్కువ కుటుంబాల నమ్మకాన్ని గెలుచుకుంది. చెన్నై, కోయంబత్తూర్ నగరాల్లో ప్రస్తుతం 1.5 మిలియన్ చదరపు అడుగుల (15 లక్షల చ.అ) కంటే ఎక్కువ విస్తీర్ణంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ డెవలపర్స్ యాజమాన్యం స్పందిస్తూ.. 'ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల భవనం మాత్రమే కాదు; అది ఒక కుటుంబం భవిష్యత్తు కలలకు పునాది. అత్యుత్తమ లొకేషన్, సమర్థవంతమైన డిజైన్, నిర్మాణ నాణ్యత, కష్టమర్ల సుదీర్ఘకాల ప్రయోజనాలే లక్ష్యంగా మేము పనిచేస్తున్నాం' అని తెలిపింది.

**గ్రోత్ గ్యారెంటీ హోమ్స్**

సొంతింటి కలను నెరవేర్చుకోవడంతోపాటు ఇల్లు కొనడాన్ని భవిష్యత్తుకు బలమైన పెట్టుబడిగా మార్చే దిశగా ఎంపీ డెవలపర్స్ 'గ్రోత్ గ్యారెంటీ హోమ్స్' అనే వినూత్న భావనను అందుబాటులోకి తెచ్చింది.

'ఎంపీ డెవలపర్స్' బ్రాండ్ అంబాసిడర్‌గా సమంత

అధిక అభివృద్ధి అవకాశాలు ఉన్న ప్రాంతాలను ఎంపిక చేయడి. మెరుగైన రవాణా / కనెక్టివిటీ సౌకర్యాలు కల్పించడం. ఆచరణాత్మకమైన, స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించే గృహాలను రూపొందించడం.



# గోగితా చిక్వాడ్జే దర్శకత్వంలో.. వారణాసి మేకింగ్ వీడియో

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ కాస్ట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబల్ అడ్వెంచర్‌పై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్‌పై ఓ ఇంట్రెస్టింగ్ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజమౌళితో పాటు మరో దర్శకుడు కూడా 'వారణాసి' ప్రాజెక్ట్‌లో భాగమయ్యారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆయన ప్రధాన సినిమాకు దర్శకత్వం వహించడం లేదు. 'వారణాసి' ఎలా రూపుదిద్దుకుంటోంది? రాజమౌళి టీమ్ ఎలాంటి కష్టపడుతోంది? నటీనటులు ఎలాంటి వర్క్‌షాప్స్‌కు హాజరయ్యారు? భారీ సెట్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ఎలా తెరకెక్కుతున్నాయి? వంటి అంశాలను చూపించే ప్రత్యేక మేకింగ్ డాక్యుమెంటరీని రూపొందించే బాధ్యతను ఆయన తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేకింగ్ డాక్యుమెంటరీ కోసం జార్జియాకు చెందిన దర్శకుడు గోగితా చిక్వాడ్జేను ఎంపిక చేసినట్లు సమాచారం. డాక్యుమెంటరీ చిత్రీకరణలో అనుభవం ఉన్న ఆయన.. 'వారణాసి' ప్రీ-ప్రొడక్షన్ దశ నుంచే తన కెమెరాలతో ఈ ప్రయాణాన్ని రికార్డ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నటీనటుల వర్క్‌షాప్స్, పాత్రల కోసం వారు చేస్తున్న ప్రత్యేక శిక్షణ, భారీ సెట్స్ నిర్మాణం, షూటింగ్ పక్రియ, యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ వంటి అనేక కీలక అంశాలను ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నట్లు సమాచారం. సాధారణంగా సినిమా విడుదలకు ముందు లేదా షూటింగ్ చివరి దశలో మేకింగ్ వీడియోలను రూపొందిస్తుంటారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం సినిమా రూపకల్పన ప్రారంభమైనప్పటి నుంచే మేకింగ్‌ను డాక్యుమెంట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రాజమౌళి ఆలోచనా విధానం, ప్రీ-ప్రొడక్షన్‌లో ఆయన చేసే ప్లానింగ్, నటీనటుల ప్రిపరేషన్, భారీ స్థాయిలో విజువల్స్‌ను రూపొందించే విధానం వంటి విషయాలను ప్రేక్షకులు మరింత దగ్గరగా చూసే అవకాశం ఉంటుంది. రాజమౌళి సినిమాల మేకింగ్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. 'బాహుబలి' చిత్రానికి సంబంధించిన మేకింగ్ కంటెంట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే 'ఆర్‌ఆర్‌ఆర్'కు సంబంధించిన మేకింగ్ వీడియోలు, షూటింగ్ విశేషాలు కూడా సోషల్ మీడియాలో భారీగా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో 'వారణాసి' మేకింగ్ డాక్యుమెంటరీని మరింత భారీ స్థాయిలో రూపొందిస్తు న్నట్లు తెలుస్తోంది. సినిమా వెనుక ఉన్న అసలు శ్రమను, రాజమౌళి విజన్‌ను, అంతర్జాతీయ స్థాయిలో ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్న విధానాన్ని ఇందులో చూపించనున్నట్లు సమాచారం.

## 14 ఏళ్లుగా ప్రేమిస్తున్న ఇసాయ్ నట్టర్‌ను పెళ్లాడిన అంజన

సీనియర్ నటుడు, యాక్షన్ కింగ్ అర్జున్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన చిన్న కుమార్తె అంజన వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. దాదాపు 14 ఏళ్లుగా తాను ప్రేమిస్తున్న ఇసాయ్ నట్టర్‌ను ఆమె పెళ్లాడారు. ఈ నెల 19న విదేశాల్లో వీరి వివాహం హిందూ సంప్రదాయం ప్రకారం వైభవంగా జరిగింది. తాజాగా తన పెళ్లికి సంబంధించిన ఫోటోలను అంజన సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 'టు ఫరెవర్. 19.10.2026 చ14ఎముథీంశ్రీఫ్‌వతీ" అనే క్యాప్షన్‌తో ఆమె ఈ ఫోటోలను షేర్ చేశారు. ఈ ఫోటోలలో అంజన లేత గులాబీ రంగు సంప్రదాయ దుస్తుల్లో, ఇసాయ్ మ్యాచింగ్ షేర్వాణీలో మెరిసిపోతున్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల నడుమ ఈ వివాహ వేడుక జరిగినట్లు తెలుస్తోంది. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న సమయంలో అంజన, ఇసాయ్‌లకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారి, 14 ఏళ్లుగా కొనసాగింది. గతేడాది ఇటలీలోని లేక్ కోమోలో వీరి నిశ్చితార్థం జరగ్గా, ఇప్పుడు పెళ్లితో ఒక్కటయ్యారు. అర్జున్ పెద్ద కుమార్తె ఐశ్వర్య నటిగా రాణిస్తుండగా, చిన్న కుమార్తె అంజన మాత్రం నటనకు దూరంగా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. 'సర్జా వరల్డ్' పేరుతో ఓ సంస్థను స్థాపించి సీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఐశ్వర్య వివాహం నటుడు ఉమాపతి రామయ్యతో 2024లో జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అంజన షేర్ చేసిన పెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





## చిరంజీవి పాత్రను ఎలివేట్ చేసేలా బాబీ సినిమా

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు మెగా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. భారీ యాక్షన్ షెడ్యూల్‌లో భాగంగా కీలకమైన పోరాట సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్,లక్ష్మణ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫైటర్లతో ఈ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సినిమాలో యాక్షన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో ఈ సన్నివేశాలను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి అభిమానులను ఆకట్టుకునేలా యాక్షన్ ఎపిసోడ్స్‌ను డిజైన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమా నుంచి మరో క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న యాక్షన్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత వచ్చే వారం నుంచి స్పెషల్ సాంగ్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటలో చిరంజీవి పూర్తిగా స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారట. ఈ స్పెషల్ సాంగ్ కోసం మెగాస్టార్ లుక్‌ను ఇప్పటికే లాక్ చేసినట్లు సమాచారం. చిరంజీవి ఎనర్జీకి తగ్గట్టుగా పాటను డిజైన్ చేస్తున్నారని, తెరపై ఆయన స్టైలిష్ అవతార్ అభిమానులను మెస్మరైజ్ చేయడం ఖాయమని చిత్ర వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో చిరంజీవి పాత్రను దర్శకుడు బాబీ చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. మెగాస్టార్ పాత్రలో పలు రకాల వేరియేషన్స్ ఉంటాయని సమాచారం. ఇప్పటివరకు చిరంజీవిని చూడని ఓ కొత్త కోణంలో ప్రేక్షకులకు చూపించాలనే ఉద్దేశంతో బాబీ ఈ కథను సిద్ధం చేసినట్లు టాక్. అదే సమయంలో సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్‌కు కూడా పెద్దపీట వేస్తున్నట్లు తెలుస్తోంది.



## రాముడి సుగుణాలు కనిపించాలంటే రావణుడి పాత్ర బలంగా ఉండాల్సిందే: యశ్

కన్నడ స్టార్ యశ్ ప్రస్తుతం 'టాక్సిక్', 'రామాయణ' చిత్రాలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'రామాయణ' గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రావణుడి పాత్రకి ఎందుకు ఓకే చెప్పారో వెల్లడించగా.. ఆ సమాధానం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. రాముడి మంచితనాన్ని, సుగుణాలను చూపించాలంటే రావణుడి పాత్రలో బాగా నటించాలి. నేను విలన్ పాత్రలకు న్యాయం చేయగలను. మంచి పాత్రలు చేసినా నావంతు ప్రయత్నం తప్పకుండా చేస్తాను. 'రామాయణ' కోసం మేమంతా ఇగోని పక్కన పెట్టాం. బెస్ట్ టీమ్‌తో కలిసి పనిచేస్తున్నాం. రామాయణం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసే ఉంటుంది. నేను చిన్నప్పుడు మా తాత చెబితే ఒకలాగా ఊహించుకునే వాడిని. టీవీలో, సినిమాల్లో చూసిన తర్వాత ఆ ఊహ మారింది. అందరికీ తెలిసిన కథైనప్పటికీ దాన్ని కొత్తగా చూపించగలగాలి. అలా అని మతపరమైన భావాలను దెబ్బతీయకూడదు. ఇది చాలా కష్టమైన పని. నా స్నేహితుడు నమిత్ మల్హోత్రా ఈ సినిమా కోసం బాగా రిస్క్ తీసుకుంటున్నారు. ప్రేక్షకులు దీన్ని ఆదరిస్తారని నమ్ముతున్నానని యశ్ పేర్కొన్నారు.



నితీశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రను సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడి పాత్ర పోషిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇటీవల ట్రైలర్‌ని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, యశ్ మరో సినిమా 'టాక్సిక్'.. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ మూవీలో కియారా అడ్వాణీ, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.




## యథార్థ సంఘటనలతో..!

సామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సాం3'. కృష్ణమాయ దర్శకత్వంలో వి.విజయ నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది.. టీజర్‌ను రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో తాను త్రివిక్రమరాజు అనే వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తానని హీరో సామ్రాట్ తెలిపారు. భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిగ్‌బాస్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, దర్శకత్వం: కృష్ణమాయ.

Printed, Published And Owned by YAMJALA PRAVEEN, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS 11-1/B/42, BPM Green Lands Colony, Shabari Gardens Back, Parvathapur, Medipally Mandal, Peerzadiguda, GHMC, Medchal Malkajgiri, Telangana - 500098. Published from 4-33, Near Hanuman Temple, Allapur Village, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri, Telangana - 508252. Editor : YAMJALA PRAVEEN, PRGI No: TGTEL/26/A6221, Ph. No: 9491134365. Email id: praveenyamjala1@gmail.com, Website: www.tholivelugu.com